

KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సంపుటి : 11 సంచిక : 238 శుక్రవారం 28 ఆగస్టు 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar

# మంగళగిరిలో మోడరన్ రైతు బజార్.. శంకుస్థాపన చేసిన మంత్రి లోకేశ్

- రూ.18.55 కోట్ల వ్యయంతో 5.90 ఎకరాల్లో మార్కెట్ నిర్మాణం
- అరబిందో ఫార్మా ట్రస్ట్ సీఎస్ఆర్ నిధులతో ఈ ప్రాజెక్టుకు శ్రీకారం
- రిటైల్, హోల్ సేల్ స్టాళ్లు, కోల్డ్ స్టోరేజీతో కూడిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్
- మంగళగిరిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే ప్రణాళికలో భాగంగా ఈ నిర్మాణం



పెన్ పవర్ డెస్క్:మంగళగిరిని దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మరో కీలక ముందడుగు వేశారు. మంగళగిరి పట్టణంలోని నిడమర్రు రైల్వే గేట్ సమీపంలో రూ. 18.55 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న అత్యాధునిక 'మోడరన్ రైతు బజార్' నిర్మాణ పనులకు ఆయన గురువారం భూమిపూజ చేసి, శంకుస్థాపన చేశారు.సుమారు 5.90 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను నిర్మించనున్నారు. అరబిందో ఫార్మా ఫౌండేషన్ తన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల నుంచి ఈ ప్రాజెక్టుకు అవసరమైన ఆర్థిక సహకారాన్ని అందిస్తోంది. స్థానిక ప్రజలు, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఈ రిటైల్, హోల్ సేల్ కూరగాయల మార్కెట్ నిర్మాణానికి మంత్రి లోకేశ్ శ్రీకారం చుట్టారు.మొత్తం 71,925 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఇందులో రిటైల్ మార్కెట్ విభాగంలో కూరగాయల విక్రయాల కోసం 102 స్టాళ్లు, పండ్లు, పూల కోసం 54 స్టాళ్లను కేటాయించారు. అలాగే, హోల్ సేల్ మార్కెట్ విభాగంలో 23 దుకాణాలు, 18 అన్‌లోడింగ్ ప్లాట్‌ఫామ్‌లను ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు కోల్డ్ స్టోరేజీ, కూరగాయలు ప్రక్షాళన కేంద్రాలు, క్యాంటీన్, వాహనాల పార్కింగ్ వంటి అత్యాధునిక సదుపాయాలను ఇక్కడ కల్పించనున్నారు. శంకుస్థాపన కార్యక్రమం నిమిత్తం విచ్చేసిన మంత్రి లోకేశ్‌కు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన శిలాఫలకాన్ని ఆవిష్కరించి, మార్కెట్ నమూనాను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అరబిందో ఫార్మా ట్రస్ట్ ప్రతినిధులు, స్థానిక టీడీపీ ముఖ్య నాయకులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



## రాజకీయాల్లోకి జెన్ జీ.. ఇగో వీడి యువతను కలుపుకుపోవాలి:

- ప్రామాణికత, భాగస్వామ్యం కోరుకుంటున్న జెన్ జీ యువత
- ఇగోను పక్కనపెట్టి యువతను భాగస్వామ్యం చేయాలన్న లోకేశ్
- నియోజకవర్గాల్లో యువత, ఇన్‌ఫ్లుయెన్సర్లతో చర్చిస్తామని వెల్లడి
- యువత నుంచి అద్భుతమైన ఆలోచనలు వస్తున్నాయని వ్యాఖ్య
- ముంబైలో ఫార్చ్యూన్ ఇండియా అవార్డుల కార్యక్రమంలో కీలక ప్రసంగం

పెన్ పవర్ డెస్క్:రాజకీయ పార్టీలు, నాయకులు తమ సంప్రదాయ పద్ధతులకు స్వస్తి పలికి, పాలనలో, నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో యువతను క్రియాశీల భాగస్వాములను చేయాలని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. జెన్ జీ యువత ఆలోచనలకు అనుగుణంగా రాజకీయాలు మారాల్సిన అవసరం ఉందని, వారిని తక్కువ అంచనా వేయరాదని హితవు పలికారు. బుధవారం నాడు ముంబైలో జరిగిన

- మిగతా 2లో



## యుద్ధ ట్యాంకులు.. సరిహద్దుల్లో ఉక్కు గోడల్లాంటివి

పెన్ పవర్ డెస్క్:యుద్ధ ట్యాంకులు దేశ సరిహద్దుల్లో ఉక్కు గోడల్లాంటివని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. డ్రోన్లు, క్షిపణుల పాత్ర పెరుగుతున్నప్పటికీ.. భూతల దాడుల్లో యుద్ధ ట్యాంకులు కీలకమని తెలిపారు. అవి శత్రువుల పాలిట సింహస్వప్నంలా నిలుస్తాయని, యుద్ధక్షేత్రంలో సైనికుల మనోధైర్యాన్ని

- మిగతా 2లో



## నేపాల్ వరదలు.. ఏపీ, తెలంగాణకు చెందిన 29 మంది గల్లంతు

- నేపాల్ వరదల్లో చిక్కుకున్న తెలుగు రాష్ట్రాల యాత్రికులు
- ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఏడుగురు, తెలంగాణకు చెందిన 22 మంది గల్లంతు
- యాత్రికుల భద్రతపై చంద్రబాబు, రేవంత్ రెడ్డి సమీక్షలు
- బాధితుల సహాయం కోసం ఢిల్లీలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు
- కేంద్ర ప్రభుత్వం, రాయబార కార్యాలయాలతో సమన్వయం

- మిగతా 2లో

## అమరావతిలోని వీఐటీ-ఏపీ, ఆక్టేవ్ మధ్య కీలక ఒప్పందం

- ఏఐ, ఎంఎల్, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విద్యార్థులకు శిక్షణ
- రెండేళ్ల కాలపరిమితితో వీఐటీ-ఏపీ, ఆక్టేవ్ మధ్య ఒప్పందం
- విద్యార్థులకు నేరుగా లభించనున్న రియల్-టైమ్ అనుభవం

పెన్ పవర్ డెస్క్:అమరావతిలోని వీఐటీ-ఏపీ విశ్వవిద్యాలయం, ప్రముఖ సాంకేతిక సంస్థ 'ఆక్టేవ్' మధ్య రెండేళ్ల కాలపరిమితితో ఒక కీలక అవగాహన ఒప్పందం కుదిరింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్

- మిగతా 2లో



## జగన్ హయాంలో సాగునీటి ప్రాజెక్టుల ధ్వంసం

- పోలవరం పనులను జగన్ నిర్లక్ష్యం చేశారన్న అచ్చెన్నాయుడు
- ఆ ప్రాజెక్టును గోదావరి జలాల్లో ముంచేశారని మండిపాటు
- గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టును ప్రారంభిస్తామని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులను సర్వనాశనం చేశారని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ పోలవరం పనులను నిర్లక్ష్యం చేయకుండా

- మిగతా 2లో





## నకిలీ వైద్యులపై కఠిన నిఘా.. హైదరాబాద్ లో 12 మంది అరెస్ట్..

### సజ్జనార్ తీవ్ర హెచ్చరిక

- నకిలీ వైద్యులపై హైదరాబాద్ పోలీసుల ఉక్కుపాదం
- విద్యార్హతలు లేని కొందరు డాక్టర్లమంటూ చెలామణి అవుతున్నారన్న సజ్జనార్
- నకిలీ డాక్టర్ల బారిన పడొద్దని ప్రజలకు హెచ్చరిక

పెన్ పవర్ డెస్క్:వైద్యం పేరుతో అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నకిలీ వైద్యులపై హైదరాబాద్ నగర పోలీసులు ఉక్కుపాదం మోపారు. నగరంలో కనీస అర్హతలు లేకుండా క్లినిక్‌లు నిర్వహిస్తున్న నకిలీ వైద్యులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, ఇప్పటివరకు 12 మందిని గుర్తించి

- మిగతా 2లో

## కాన్పూర్‌లో కూలిన శిక్షణ విమానం.. ఇద్దరు పైలట్లు మృతి

- యూపీలోని కాన్పూర్‌లో విమాన ప్రమాదం
- ప్రమాదంలో పైలట్, కో-పైలట్ అక్కడికక్కడే మృతి
- గంగా నది సమీపంలోని పొలాల్లో కూలిన విమానం
- నియంత్రణ కోల్పోవడంతోనే ప్రమాదం జరిగిందని అంచనా



పెన్ పవర్ డెస్క్:ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో గురువారం ఘోర విమాన ప్రమాదం సంభవించింది. ఒక ట్విన్ ఇంజిన్ శిక్షణ విమానం గంగా నది సమీపంలోని వ్యవసాయ క్షేత్రాల్లో కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో విమానంలో ఉన్న పైలట్, కో-పైలట్ ఇద్దరూ అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు.

- మిగతా 2లో

## ఘోర విపత్తు.. మోదీ అత్యవసర సహాయం అందించారు



- ఆకస్మిక వరదలతో అల్లాడిపోయిన నేపాల్
- దేశం ఎన్నడూ చూడని ఘోర విపత్తు అన్న బాలేన్ షా
- ఆర్మీ పూర్తి స్థాయిలో రంగంలోకి దిగిందని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:టిబెట్ సరిహద్దు ప్రాంతంలో ఊహించని విధంగా వచ్చిన ఆకస్మిక వరదల వల్ల నేపాల్ తీవ్రంగా నష్టపోయింది. భోటేకోశి నదిలో నీటిమట్టం ఒక్కసారిగా పెరిగి గ్రామాలు, ప్రాజెక్టు సైట్లు, వంతెనలు కొట్టుకుపోవడంతో పెద్ద సంఖ్యలో మృతి చెందగా, వందలాది మంది గల్లంతయ్యారు.ఈ దారుణ విపత్తుపై నేపాల్ ప్రధాని

- మిగతా 2లో

## జగన్ గతంలో ఆవు కథ చెప్పేవారు.. ఇప్పుడు కోతి, పులి కథలు చెబుతున్నారు

- జగన్‌కు ఇప్పుడే ఎల్ నినో గుర్తొచ్చిందా? అంటూ మంత్రి పార్థసారథి ఫైర్
- బీసీ రిజర్వేషన్ల కోసం సుప్రీంకోర్టులో ఎందుకు పోరాడలేదని నిలదీత
- ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలని సవాల్
- రాయలసీమ ప్రాజెక్టులపై జగన్ చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలేనని విమర్శలు
- సెప్టెంబర్ 3న ఉత్తరాంధ్రకు పోలవరం జలాలు అందిస్తామని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:గత రెండేళ్లుగా బెంగళూరులో సేద తీరిన మాజీ ముఖ్యమంత్రి జగన్ కు అకస్మాత్తుగా ఇప్పుడు 'ఎల్ నినో' గుర్తుకు వచ్చిందా?" అని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే, శాసనసభకు వచ్చి చర్చించాలే గానీ, సొంత మీడియా ముందు మాట్లాడటం సరికాదని హితవు పలికారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్థసారథి మాట్లాడుతూ.. బీసీలు, రైతులపై జగన్



మొసలి కన్నీరు కారుస్తున్నారని, ఆయన చెప్పే అబద్ధాలను ప్రజలు

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

## బొత్స సత్యనారాయణ వైసీపీని వీడుతున్నారా? కారణాలివేనా?

బొత్స సత్యనారాయణ వైసీపీని వీడతారన్న చర్చ జోరుగా సాగుతుంది. బొత్స సత్యనారాయణ జనసేనలో చేరనున్నట్లు కూడా చెబుతున్నారు. బొత్స సత్యనారాయణ గత కొంత కాలంగా అసంతృప్తితో ఉన్న కారణంగా ఆయన పార్టీ మారాలని నిర్ణయించుకున్నారని అంటున్నారు. మరొకవైపు కుటుంబ సభ్యుల రాజకీయాల అవసరం కోసం కూడా బొత్స సత్యనారాయణ పార్టీ మారే అవకాశముందని అంటున్నారు. గత కొన్ని రోజులుగా బొత్స సత్యనారాయణ జనసేనలో చేరతారని ప్రచారం జరుగుతున్నప్పటికీ ఆయన ఎటువంటి ఖండనలు చేయకపోవడం ఈ ప్రచారానికి మరింత ఊతమిచ్చినట్లయింది. అయితే బొత్స సత్యనారాయణ పార్టీ మారడానికి గల కారణాలు కూడా కొందరు విశ్లేషిస్తున్నారు.

**అసంతృప్తిగా ఉన్నారని...కానీ?**

బొత్స సత్యనారాయణ వైసీపీ నాయకత్వంపై అసంతృప్తిగా ఉన్నారన్నది ప్రచారం. అయితే వైసీపీ 2019 లో అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తి కాలం మంత్రిగా జగన్ కేబినెట్ లో ఉన్నారు. మంత్రి వర్గ విస్తరణ జరిగినా ఆయన శాఖ మారింది కాని, కేబినెట్ నుంచి జగన్ తప్పించలేదు. విజయనగరం జిల్లాలో బలమైన నేత కావడం, సామాజికవర్గం, ఉత్తరాంధ్రలో సీనియర్ నేత కావడంతో బొత్స సత్యనారాయణ ను కంటిన్యూ చేశారు. 2024 ఎన్నికల్లో వైసీపీ ఓడిపోయిన తర్వాత కూడా బొత్స కు వైసీపీ నుంచి అన్యాయం జరగలేదు. ఎమ్మెల్సీ స్థానం ఖాళీ అయితే అందులో పోటీకి బొత్స సత్యనారాయణకు అవకాశమిచ్చారు. ఎమ్మెల్సీగా గెలిచిన బొత్సకు శాసనమండలిలో శాసనసభ పక్ష నేత గా నియమించారు. దీంతో బొత్స అసంతృప్తికి గల కారణాలేంటి? అన్న దానిపై పార్టీలో చర్చ జరుగుతుంది.

**జనసేనలో చేరబోతున్నారనే...**

బొత్స సత్యనారాయణ జనసేనలో చేరబోతున్నారనే దానిపై ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో తీవ్ర ప్రచారం జరుగుతోంది.విజయనగరం జిల్లా రాజకీయాల్లో సీనియర్ నేత బొత్స సత్యనారాయణ కుటుంబం జనసేనలోకి మారుతుందన్న చర్చ నడుస్తోంది, వైసీపీలో భవిష్యత్తు, స్థానిక సంస్థల ఎన్నికల్లో తన కుమార్తె డాక్టర్ అనూష రాజకీయ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు సమాచారం.మెగా కుటుంబంతో ఉన్న సత్సంబంధాల కారణంగా వారు జనసేన వైపు చూస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.అయితే, దీనిపై బొత్స కుటుంబం లేదా జనసేన పార్టీ నుండి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. కానీ జనసేనలో చేరినా వైసీపీ తరహాలోనే ఇదేరకమైన పదవులను ఆయన సాధించగలరు. అంతకు మించి సాధించిందేమీ ఉండదు. ఇప్పటికే బొత్స సత్యనారాయణ తన కుమార్తె స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయనగరం జడ్పీ ఛైర్మన్ గా పోటీ చేస్తారని ప్రకటించారు. వైసీపీ నాయకత్వం కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రచారానికి తెరదించాలంటే సత్తిబాబు నోరు విప్పాల్సిందే.

## యుద్ధ ట్యాంకులు.. సరిహద్దుల్లో ఉక్కు గోడల్లాంటివి

- మొదటి పేజి తరువాయి

పెంచుతాయని చెప్పారు. మధ్యప్రదేశ్‌లోని 'వెహికల్ ఫ్యాక్టరీ జబల్‌పుర్'లో టీ-సిరీస్ యుద్ధ ట్యాంకుల మరమ్మతుల కోసం రూ.472 కోట్ల వ్యయంతో నిర్మించనున్న కేంద్రానికి శంకుస్థాపన చేసిన అనంతరం రాజ్‌నాథ్ (=ఖయిఅఖ్ష్ట్ర ాఊఅస్త్రష్ట్ర) ఈమేరకు ప్రసంగించారు.

**లక్ష చెట్లకు రాఖీలు కట్టనున్న గ్రామస్థులు..!**

"అత్యంత శక్తిమంతమైన సైన్యం కలిగిన దేశాల్లో భారత్ ఒకటి. డ్రోన్లు, క్షిపణులు, ఇతర అధునాతన సాంకేతికతలతో యుద్ధం తీరు వేగంగా మారుతోంది. అంతమాత్రాన ట్యాంకులు ప్రాధాన్యం కోల్పోయాయని కాదు. రణరంగంలో ఒకే వ్యవస్థపై ఆధారపడకుండా.. సమష్టి సామర్థ్యం కలిగి ఉండటం అవసరం. డ్రోన్లు, క్షిపణులు, ఎలక్ట్రానిక్ యుద్ధ వ్యవస్థలతోపాటు ఆధునిక ట్యాంకులూ ముఖ్యమే. భూతల దాడుల్లో టీ-72, టీ-90 ట్యాంకులు ఎంతో కీలకం. దేశ సరిహద్దుల్లో అవి ఉక్కు గోడలా నిలుస్తాయి.

# జగన్ గతంలో ఆవు కథ చెప్పేవారు.. ఇప్పుడు కోతి, పులి కథలు చెబుతున్నారు

- మొదటి పేజి తరువాయి

నమ్మే పరిస్థితుల్లో లేరని స్పష్టం చేశారు. జగన్ ఇదివరకు ఆవు కథ చెప్పేవారు, ఇప్పుడు కోతి, పులి కథలు చెబుతున్నారు అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.గత ఐదేళ్ల పాలనలో కనీసం ఒక్క కరవు నివారణ చర్య కూడా చేపట్టని బలహీన ముఖ్యమంత్రి జగన్ అని పార్థసారథి విమర్శించారు. "బెంగళూరులో ఉన్న జగన్‌కు ఎల్ నినో గురించి తెలియకపోవచ్చు. కానీ ఇప్పుడు అకస్మాత్తుగా గుర్తుకు వచ్చింది. ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు కూటమి ప్రభుత్వం ముందునుంచే చర్యలు చేపట్టింది. ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులు, కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తక్కువ నీటితో అధిక దిగుబడినిచ్చే వరి వంగడాలను ప్రోత్సహిస్తున్నాం. వరి, మినుము, పత్తి వంటి పంటలకు తక్కువ ప్రీమియంతోనే బీమా చేయిస్తున్నాం" అని వివరించారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు చేసిన ద్రోహం, విధ్వంసం బయటపడుతుందనే భయంతోనే జగన్ అసెంబ్లీకి రావడం లేదని ఆరోపించారు.

**మండలిలో చర్చకు ఎందుకు రాలేదు?**

రైతులపై అంత ప్రేమ ఉంటే, ఎల్ నినో అంశంపై శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీలతో ఎందుకు చర్చకు పట్టుబట్టలేదని మంత్రి పార్థసారథి ప్రశ్నించారు. "విలువైన మండలి సమయాన్ని డిప్యూటీ ఛైర్మన్‌ను పొగడటానికే సరిపెట్టారు. నాలుగు గంటలపాటు కూటమి ప్రభుత్వంపై విషం చిమ్ముతూ, డిప్యూటీ ఛైర్మన్‌ను పొగిడేందుకు సమయాన్ని వృథా చేశారు. పత్రికా ప్రకటనలతో సానుభూతి చూపిస్తే సమస్యలు పరిష్కారం కావు" అని స్పష్టం చేశారు.

**బీసీలను మోసగించిన వ్యక్తి జగన్**

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లను హైకోర్టు వ్యతిరేకిస్తే, దానిపై సుప్రీంకోర్టుకు వెళ్లి జగన్ ఎందుకు పోరాడలేదని పార్థసారథి నిలదీశారు. "జగన్ నిర్వాకం వల్ల 16,800 మంది బీసీలు పదవులు కోల్పోయారు. 1995లోనే చంద్రబాబు ప్రత్యేక చట్టం చేసి బీసీలకు 34% రిజర్వేషన్లు కల్పించారు. నామినేటెడ్ కాంట్రాక్టుల్లో బీసీలకు 50% రిజర్వేషన్లు ఇస్తానని అసెంబ్లీ సాక్షిగా మాట తప్పిన వ్యక్తి జగన్. నేతి బీరకాయలో నెయ్యి ఎంత నిజమో, జగన్ మాటలు కూడా అంతే. బీసీలపై అంత ప్రేమ ఉంటే ఒక్క బీసీకి అయినా వైస్ ఛాన్సలర్ పదవి ఇచ్చారా? అధికారంలో ఉన్నప్పుడు బీసీల భూములు కొట్టేశారు, వారిని నరికి చంపారు. ఇప్పుడు వారిపై ప్రేమ నటిస్తున్నారు" అని తీవ్రంగా విమర్శించారు.

**రాయలసీమకు చేసిందేమీ లేదు**

రాయలసీమ ప్రాజెక్టులకు జగన్ తన ఐదేళ్ల పాలనలో ఖర్చు పెట్టింది కేవలం రూ. 2,000 కోట్లు మాత్రమేనని, కానీ కూటమి ప్రభుత్వం రెండేళ్లలోనే రూ. 13,500 కోట్లు ఖర్చు చేసి, మరో రూ. 10,000 కోట్లు ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. "సొంత జిల్లా కడపలో స్టీల్ ప్లాంట్‌కు రెండుసార్లు కొబ్బరికాయ కొట్టారు కానీ ఒక్క ఇటుక కూడా పేర్చలేదు. నేడు కూటమి ప్రభుత్వం వచ్చాక పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పోలవరం పనులను జగన్ అటకెక్కించారు. మేము అధికారంలోకి వచ్చాక పనులు పూర్తిచేసి సెప్టెంబర్ 3 నాటికి ఉత్తరాంధ్రకు నీళ్లు

## ఘోర విపత్తు.. మోదీ అత్యవసర సహాయం అందించారు

- మొదటి పేజి తరువాయి

బాలేంద్ర బాలేన్ షా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇది దేశం ఎన్నడూ చూడని రీతిలో సంభవించిన ఘోర విపత్తు అని ఆయన అభివర్ణించారు. బాధితుల రక్షణ, సహాయక చర్యల కోసం నేపాల్ ఆర్మీ, సాయుధ పోలీసు బలగాలు, విపత్తు నిర్వహణ బృందాలు పూర్తిస్థాయిలో రంగంలోకి దిగాయని వెల్లడించారు. వరదల్లో చిక్కుకున్న ప్రజలను రక్షించేందుకు ఆర్మీ హెలికాప్టర్ల ద్వారా విరామం లేకుండా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.ఇప్పటికే రసువా జిల్లాలోని తిమురే ప్రాంతం నుంచి 21 మంది భారతీయులతో సహా 116 మందిని నేపాల్ ఆర్మీ సురక్షితంగా బయటకు తీసుకొచ్చిందని తెలిపారు. బాధితులకు ఆహారం, తాత్కాలిక నివాసం, వైద్య సహాయం అందించేందుకు ప్రభుత్వం

తన వద్ద ఉన్న పూర్తి యంత్రాంగాన్ని వినియోగిస్తోందని భరోసా ఇచ్చారు. ఈ క్లిష్ట సమయంలో భారత్ సహా అంతర్జాతీయ దేశాలు సహాయం అందించేందుకు ముందుకు వచ్చినట్లు ప్రధాని తెలిపారు. భారత ప్రధాని మోదీ నేరుగా ఫోన్ చేసి పరామర్శించి, 10 టన్నుల అత్యవసర సహాయక సామాగ్రిని పంపించారని, వారికి ప్రధాని షా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బాధితులెవరూ అధైర్యపడవద్దని, అందరినీ ఆదుకునే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నేపాల్ వరదలు.. ఏపీ, తెలంగాణకు చెందిన 29 మంది గల్లంతు

నేపాల్‌ను ముంచెత్తిన ఆకస్మిక వరదలు కైలాస మానస సరోవర యాత్రకు వెళ్లిన తెలుగు రాష్ట్రాల యాత్రికులను తీవ్ర కష్టాల్లోకి నెట్టాయి. ఈ విపత్తు కారణంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఏడుగురు, తెలంగాణకు చెందిన 22 మందితో సహా మొత్తం 29 మంది ఆచూకీ ఇంకా లభించలేదని అధికారులు గురువారం తెలిపారు. వీరిని సురక్షితంగా వెనక్కి తీసుకురావడానికి ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాయి.ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఏడుగురు యాత్రికుల ఆచూకీ తెలియరాలేదని, మరో 34 మంది సురక్షితంగా ఉన్నారని అధికారులు వెల్లడించారు. కర్నూలు-ఆదోనికి చెందిన నలుగురు టిబెట్‌లో క్షేమంగా ఉండగా, తిరుపతి ప్రాంతానికి చెందిన 28 మంది యాత్రికులు ఖాట్మండులో సురక్షితంగా ఉన్నట్లు రియల్-టైమ్ గవర్నెన్స్ సొసైటీ (=+ూ) ద్వారా సంప్రదించి నిర్ధారించుకున్నారు. గల్లంతైన ఏడుగురిలో చిత్తూరు, విజయవాడ, కాకినాడ, గుంటూరుకు చెందిన వారున్నారు. వీరిలో ముగ్గురు ఈశా ఫౌండేషన్ నిర్వహించిన యాత్రలో పాల్గొన్నారని, వారి ఫోన్లు స్విచ్ ఆఫ్ వస్తున్నాయని తెలిపారు.ఈ పరిణామాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. వరదల్లో చిక్కుకున్న వారిని సురక్షితంగా తీసుకురావడమే ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. బాధితుల వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకుని, వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం, ఖాట్మండు, చైనాలలోని భారత రాయబార కార్యాలయాలతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని సూచించారు. రోడ్డు, వాయు మార్గాల పునరుద్ధరణతో పాటు, అవసరమైతే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా యాత్రికులను తరలించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. సహాయక చర్యల కోసం ఢిల్లీలోని ఏపీ భవన్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు.తెలంగాణకు చెందిన 22 మంది యాత్రికుల ఆచూకీ ఇంకా తెలియాల్సి ఉందని రాష్ట్ర ప్రభుత్వ అధికారులు తెలిపారు. మొదట 23 మంది గల్లంతైనట్లు భావించినా, రంగారెడ్డి జిల్లాకు చెందిన ఒక యాత్రికుడు తన కుటుంబంతో మాట్లాడటంతో అతను సురక్షితంగా ఉన్నట్లు తేలింది. గల్లంతైన వారిలో ఆరుగురు

తెలంగాణకు చెందినవారు కాగా, 17 మంది తెలంగాణ మూలాలున్న ఎన్నారైలు. వీరిలో చాలామంది నేపాల్-టిబెట్ సరిహద్దులోని రసువా, రసువాగఢి, గైరాంగ్ వంటి ప్రాంతాల్లో ఉన్నట్లు చివరిసారిగా తెలిసిందని అధికారులు పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఢిల్లీలోని తెలంగాణ భవన్, హైదరాబాద్‌లోని సచివాలయంలో హెల్ప్‌లైన్‌లను ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు దాదాపు 80-100 కాల్స్ వచ్చినట్లు తెలిపారు. తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ స్వయంగా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. కేంద్ర విదేశాంగ శాఖ, భారత రాయబార కార్యాలయాలతో సమన్వయం చేసుకుంటూ గల్లంతైన వారిని గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. బాధితుల కుటుంబాలు, ట్రావెల్ ఆపరేటర్ల నుంచి వచ్చిన సమాచారాన్ని ధ్రువీకరించుకుంటూ సహాయక చర్యలను వేగవంతం చేసినట్లు ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది.

## అమరావతిలోని వీఐటీ-ఏపీ, ఆక్టేవ్ మధ్య కీలక ఒప్పందం

- మొదటి పేజి తరువాయి

వంటి వేగంగా ఎదుగుతున్న ఆధునిక సాంకేతిక రంగాల్లో విద్యార్థులకు పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా ఆచరణాత్మక శిక్షణను అందించడమే ఈ భాగస్వామ్య ఒప్పందం ముఖ్య ఉద్దేశం.ఈ ఒప్పందంలో భాగంగా ఆక్టేవ్ సంస్థకు చెందిన నిపుణులైన మెంటార్లతో కలిసి విద్యార్థులు ప్రత్యక్షంగా ప్రాజెక్టులను రూపొందించనున్నారు. ప్రతి ప్రాజెక్టులోనూ ఒక ప్రొఫెసర్‌తో పాటు నలుగురు విద్యార్థులు, ఇద్దరు మెంటార్లు భాగస్వాములుగా ఉంటూ, మూడు నెలల నిర్ణీత వ్యవధిలో ప్రాజెక్టును పూర్తి చేసేలా ప్రణాళికను సిద్ధం చేశారు. దీనివల్ల విద్యార్థులకు రియల్-టైమ్ అనుభవం నేరుగా లభించనుంది. అంతేకాకుండా, మార్కెట్ అవసరాలకు తగినట్లుగా వీఐటీ-ఏపీలో ాూ×, మీా పాఠ్యాంశాల రూపకల్పనకు ఆక్టేవ్ సంస్థ తగిన సూచనలు, సలహాలు అందించనుంది. విద్యార్థులలో సృజనాత్మక నైపుణ్యాలను పెంపొందించేందుకు హ్యాకథాన్‌లు నిర్వహించడంతో పాటు, వారికి ఇంటర్న్‌షిప్‌లు, ఉద్యోగ అవకాశాల కల్పనలోనూ ఇరు సంస్థలు సంయుక్తంగా వ్యవహరించనున్నాయి. సాంకేతిక రంగానికి అవసరమైన ప్రతిభావంతులైన యువతను తీర్చిదిద్దడమే ఈ అవగాహన ఒప్పందం ప్రధాన లక్ష్యమని విశ్వవిద్యాలయ నిర్వాహకులు వెల్లడించారు.

## జగన్ హయాంలో సాగునీటి ప్రాజెక్టుల ధ్వంసం

- మొదటి పేజి తరువాయి

కొనసాగించి ఉంటే రాష్ట్రంలో ఎల్ నినో పరిస్థితులు వచ్చినా రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండేది కాదని వ్యాఖ్యానించారు.

టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హంద్రీనీవా ప్రాజెక్టుపై 16 నెలల్లోనే రూ.3,500 కోట్లు ఖర్చు చేసి కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు సాగునీరు అందించామని అచ్చెన్నాయుడు తెలిపారు. గతంలో 74 శాతం మేర పూర్తయిన పోలవరం ప్రాజెక్ట్‌ను వైసీపీ ప్రభుత్వం రాగానే ఒక ఏడాది పాటు నిరంతరాయంగా పూర్తి చేసి ఉంటే ఇక్కట్లన్నీ తీరేవని, కానీ ఆ ప్రాజెక్టును గోదావరి వరదల్లో ముంచేసి నాశనం చేశారని మండిపడ్డారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం తిరిగి పోలవరాన్ని గాడిలో పెట్టిందని, వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్ట్‌ను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని స్పష్టం చేశారు.

అలాగే, 1995లో వెలిగొండ ప్రాజెక్ట్‌కు చంద్రబాబు శంకుస్థాపన చేశారని... ఇప్పుడు ప్రాజెక్ట్‌ను ఆయనే పూర్తి చేసి, జాతికి అంకితం చేయబోతున్నారని చెప్పారు. గతంలో తొండలు కూడా గుడ్లు పెట్టని రాతి నేలల్లో వెలిగొండను నిర్మించామని, పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలు త్వరలోనే ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని తాకబోతున్నాయని వెల్లడించారు.

## కాన్పూర్‌లో కూలిన శిక్షణ విమానం.. ఇద్దరు పైలట్లు మృతి

- మొదటి పేజి తరువాయి

శిక్షణలో భాగంగా గగనతలానికి ఎగిరిన ఈ విమానం, కొద్దిసేపటికే సాంకేతిక లోపం లేదా ఇతర కారణాలతో నియంత్రణ కోల్పోయి నేరుగా పొలాల్లో కూలిపోయినట్లు అధికారులు ప్రాథమికంగా వెల్లడించారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అత్యవసర సేవల సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అయితే, ఈ ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

ఈ ఘటనపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో మరణించిన పైలట్ల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆ కుటుంబాలకు ఈ తీరని లోటును భరించే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. కాగా, ప్రమాద కారణాలపై అధికారులు ఇప్పటికే సమగ్ర దర్యాప్తు ప్రారంభించారు.

## రాజకీయాల్లోకి జెన్ జీ.. ఇగో వీడి యువతను కలుపుకుపోవాలి:

- మొదటి పేజి తరువాయి

'ఫార్చ్యూన్ ఇండియా 40 అండర్ 40' అవార్డుల కార్యక్రమంలో లోకేశ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాజకీయాలు, పాలనలో యువత భాగస్వామ్యంపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "యువతరంతో నా అనుభవం ద్వారా నేను నేర్చుకున్న అతిపెద్ద పాఠం చాలా సులభమైంది. వారిని ఎప్పుడూ తక్కువ అంచనా వేయొద్దు, వారిని తక్కువ చేసి మాట్లాడొద్దు. వారిని మొత్తం అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములను చేయాలి" అని అన్నారు. రాజకీయాల్లో యువత ప్రాధాన్యంపై ప్రస్తుత చర్చకు చాలా కాలం ముందే తాను, తమ ముఖ్యమంత్రి గారు యువతతో మమేకమవుతున్నామని లోకేశ్ గుర్తుచేశారు. తాము ఒక నియోజకవర్గానికి వెళ్లినప్పుడు, అక్కడి యువత, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో ప్రత్యేకంగా సమావేశమవుతామని వివరించారు. "'మేము ఇంకా మెరుగ్గా ఎలా చేయగలం?', 'ఈ నియోజకవర్గంలో విభిన్నంగా ఏం చేయొచ్చు?' అని వారిని అడుగుతాం" అని తెలిపారు. ఇలాంటి నిర్మాణాత్మక చర్చల నుంచి ఎన్నో అద్భుతమైన ఆలోచనలు పుట్టుకొస్తాయని, వాటిని కేవలం వినడమే కాకుండా, అమలు చేయడానికి తమ వద్ద ఒక పక్కా వ్యవస్థ ఉందని లోకేశ్ తెలిపారు.

"యువత నుంచి వచ్చే ఆలోచనలను స్వీకరించి, వాటిని ఫాలో-అప్ చేసే విధానం మాకుంది. వారిని సంభాషణలో భాగం చేయడమే వారు కోరుకుంటున్న మొదటి విషయం అని నేను నమ్ముతున్నాను" అని ఆయన పేర్కొన్నారు. యువత సూచనలు, ఆలోచనలతో పాలనను మరింత మెరుగుపరచవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.మారుతున్న కాలానికి అనుగుణంగా రాజకీయ నాయకులు కూడా తమ వైఖరిని మార్చుకోవాలని లోకేశ్ సూచించారు. "రాజకీయ నాయకులుగా మనం మన ఇగోని, అడ్డుగోడలను వదిలేయడం చాలా ముఖ్యం. ఈ రోజుల్లో యువత మీతో భావోద్వేగ స్థాయిలో మమేకమవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. వారు మీ నుంచి కోరుకునేది కేవలం ప్రామాణికత మాత్రమే" అని అన్నారు. కల్మషం లేనితనం, పారదర్శకతే భారతదేశంలో తర్వాతి తరం రాజకీయ నాయకులకు ముఖ్యమైన లక్షణాలుగా నిలుస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. "భారతదేశంలో నవతరం రాజకీయ నాయకుల నుంచి యువత ఆశిస్తున్నది అదేనని నేను గట్టిగా నమ్ముతున్నాను" అని లోకేశ్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

## నకిలీ వైద్యులపై కఠిన నిఘా.. హైదరాబాద్‌లో 12 మంది అరెస్ట్..

- మొదటి పేజి తరువాయి

కఠిన చర్యలు తీసుకున్నామని పోలీస్ కమిషనర్ సజ్జనార్ వెల్లడించారు. కనీస వైద్య విద్యార్హతలు, ఎలాంటి పరిజ్ఞానం లేని కొందరు వ్యక్తులు తాము డాక్టర్లమంటూ చెలామణి అవుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఉన్న రోగులకు విచక్షణారహితంగా యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్లు, బీపీ, డయాబెటిస్ మందులను ఇస్తూ, ఇష్టారీతిన ఇంజక్షన్లు, సెలైన్లు ఎక్కిస్తున్నారని తెలిపారు. ఇటువంటి శాస్త్రీయత లేని వైద్యం వల్ల బాధితుల ఊపిరితిత్తులు, గుండె, మూత్రపిండాలు దెబ్బతిని ప్రాణాలకే ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని హెచ్చరించారు.ఈ సందర్భంగా నకిలీ డాక్టర్ల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీపీ సజ్జనార్ సూచించారు. క్లినిక్ లేదా ఆసుపత్రి రిసెప్షన్ వద్ద డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ జారీ చేసిన అధికారిక రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ఉందో లేదో కచ్చితంగా గమనించాలని తెలిపారు. అలాగే వైద్యుడి బోర్డుపై పేరు, చదివిన విద్యార్హతలతో పాటు తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ నంబర్ తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. ఒకవేళ వైద్యుడి అర్హతలపై కొద్దిగా అనుమానం వచ్చినా అధికారిక వెబ్‌సైట్ ద్వారా వివరాలు చెక్ చేసుకోవచ్చని, రికార్డుల్లో వివరాలు కనిపించకపోతే ఆ వైద్యుడిని నకిలీగా పరిగణించవచ్చని స్పష్టం చేశారు.తీసుకుంటున్న చికిత్సపై సందేహాలు ఉంటే వెంటనే అర్హత కలిగిన మరో డాక్టర్ వద్ద 'సెకండ్ ఒపీనియన్' తీసుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాజంలో ఎవరైనా నకిలీ వైద్యులు చలామణి అవుతున్నట్లు తెలిస్తే వెంటనే 'డయల్ 112' కి గానీ, స్థానిక పోలీస్ స్టేషన్‌కు గానీ సమాచారం అందించాలని కోరారు. ప్రజల ప్రాణాలతో ఆడుకునే నకిలీ డాక్టర్లపై నిరంతరం తనిఖీలు, కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.


# అంధుల ఆశ్రమంలో వైఎస్ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలు



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 27వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలను వీరనారాయణ అంధుల ఆశ్రమంలో నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ప్రత్యేకంగా కేక్ కట్ చేసి, అక్కడి వారికి పంపిణీ చేశారు. ?అనంతరం ఆశ్రమవాసులకు పలు సేవా కార్యక్రమాలను చేపట్టడంతో పాటు వారికి అవసరమైన నిత్యావసరాలు, పండ్లు అందజేశారు. అవినాష్ రెడ్డి ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ?ఈ కార్యక్రమంలో గూడూరు గురుప్రసాద్, సీహెచ్ శ్రీను, ఏకాశి మహేష్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాముడి దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన బీటెక్ రవి





సింహాద్రిపురం కదిలించే వార్త ఆగస్టు 27సింహాద్రిపురం: మండలంలోని అంకాలమ్మ గూడూరు కొత్తపాలెంలో నూతన శ్రీరాముడి దేవాలయ నిర్మాణానికి పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీరాముడి దేవాలయ నిర్మాణం విజయవంతంగా పూర్తికావాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని బీటెక్ రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు బాబు రెడ్డి, సాంబశివరెడ్డి, సతీష్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, ధ్రువకుమార్ రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# అభిమాన నాయకుడు వైఎస్ అవినాష్ రెడ్డి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

వేమన కదిలించే వార్త ఆగస్టు 27




వేముల మండల వైఎస్ఆర్సిపి పార్టీ ఆఫీస్ నందు వేముల వైయస్సార్సీపి కన్వీనర్ నాగళ్ళ సాంబ శివ రెడ్డి , వేముల జెడ్పీటీసీ బైయప రెడ్డి, మాజీ రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ మరక శివ కృష్ణా రెడ్డి వేముల మండలం లో కేక్ కట్ చేసి అవినాష్ అన్న జన్మదిన వేడుకలు ఘనంగా జరిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూచిన్న వయసులోనే, పార్లమెంటు సభ్యునిగా, ఉత్తమ పార్లమెంటేరియన్ గా, పులివెందుల, కడప ప్రజా సమస్యలను హస్తినాపురం వరకు వినిపించి, కడప జిల్లాలో పెండింగ్లో ఉన్న రైల్వే ప్రాజెక్టులు, రైతాంగ సమస్యలు , మహిళలు, నిరుద్యోగుల ప్రధాన సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఎంపీ అవినాష్ రెడ్డి ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, అన్ని రకాల అపవాదుల నుండి విముక్తులై, స్వచ్ఛమైన ముత్యం లాగా, పునీతుడిగా ప్రజా జీవన స్రవంతిలో మరిన్ని సేవా కార్యక్రమాల దిశగా పయనించాలని కోరుకుంటున్నాముఈ కార్యక్రమంలో వేముల ఎంపీటీసీలు సర్పంచులు పార్టీ కార్యకర్తలు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

## 11 కె.వి ఆర్టీసీ ఫీడర్లో పనులు నిర్వహణ

వేంపల్లె ఆగస్టు 28 (కదిలించే వార్త):

వేంపల్లెలోని 11 కె.వి ఆర్టీసీ ఫీడర్లో మెయింటెనెన్స్, చెట్ల కొమ్మల తొలగింపు (ట్రీ కటింగ్) పనులు చేపడుతున్నందున శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏపీఎస్పీడీసీఎల్ వేంపల్లి ఇన్‌చార్జి ఏఈ మైఖేల్ జాక్సన్ తెలిపారు. విద్యుత్ అంతరాయం సమయంలో కడప రోడ్డు, ఎస్సీ కాలనీ, కాపు వీధి, ఆర్టీసీ బస్టాండ్, పోలీస్ స్టేషన్, ప్రభుత్వ ఆసుపత్రి, బాయ్స్ హైస్కూల్, బ్యాంక్ సర్కిల్, చైతన్య స్కూల్, ఉషాకిరణ్ స్కూల్, టీటీడీ కల్యాణ మండపం, ఆర్అండ్‌బీ బంగ్లా, ప్రియతోట, బూడిదిగుంట, గౌరీ టెంపుల్, పాతపేట, అమ్మవారిశాల, బొడ్డు చావిడి, ఓం శాంతి ప్రాంతం, బిడాలమిట్ట తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. ప్రజలకు ముందస్తు సమాచారం అందించేందుకు ఈ ప్రకటన చేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ లైన్ నిర్వహణ, చెట్ల కొమ్మల తొలగింపు పనులు సజావుగా పూర్తయ్యేందుకు ప్రజలు సహకరించాలని, ముందస్తుగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఏఈ మైఖేల్ జాక్సన్ కోరారు.



# చెన్నంపల్లెలో ఘనంగా వైఎస్ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలు

పులివెందుల రూరల్ కదిలించే వార్త ఆగస్టు 27

పులివెందుల మండల పరిధిలోనిస్థానిక చెన్నంపల్లెలో వైఎస్ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. గ్రామ పెద్దలు, యువత కలిసికట్టుగా పాల్గొని ఐక్యతను చాటుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ వేడుకల్లో నాయకులు, ప్రముఖులు గూడూరు గురుప్రసాద్, సిహెచ్ శ్రీను, ఏకాసి మహేష్, వల్లెపు గంగాప్రసాద్, గంగయ్య ప్రత్యేకంగా పాల్గొని వేడుకలను ఘనంగా జరిపించారు. ఈ సందర్భంగా గూడూరు ప్రసాద్ మాట్లాడుతూ ఎంపీ అవినాష్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకుంటూ ప్రజాక్షేత్రంలో ప్రజలకు సేవలు అందించేలా సకల దేవతలు అనుగ్రహించాలని వేడుకుంటున్నామని తెలిపారు. ఈ జన్మదినం వేడుకలలోగ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అవినాష్ రెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# పార్నపల్లి కిషోర్ ఆధ్వర్యంలో ఘనంగా ఎంపీ అవినాష్ రెడ్డి, జన్మదిన వేడుకలు

### - శానిటేషన్, విభిన్న ప్రతిభావంత మహిళలకు చీరల పంపిణీ





పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 27

కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పులివెందుల పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ ఆధ్వర్యంలో స్థానిక వైఎస్ జగన్ క్యాంపు కార్యాలయంలో జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్ మనోహర్ రెడ్డి, వైఎస్ దుష్యంత్ రెడ్డి హాజరయ్యారు. పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ ముఖ్య అతిథులతో కలిసి పార్టీ నాయకులు, కార్యకర్తల నడుమ ఘనంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజలకు నిరంతరం సేవలందించాలని వారు ఆకాంక్షించారు. జన్మదిన వేడుకల సందర్భంగా పార్నపల్లి కిషోర్ ప్రత్యేకంగా సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాజ శ్రేయస్సు కోసం శ్రమిస్తున్న శానిటేషన్ (పారిశుద్ధ్య) మహిళా కార్మికులకు, విభిన్న ప్రతిభావంత మహిళలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా నూతన చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్నపల్లి కిషోర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఎంపీ అవినాష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం ఎంతో సంతోషాన్నిచ్చిందని పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్‌తో పాటు వైకాపా ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్ నడిపే ప్రతి ఒక్కరూ కచ్చితంగా హెల్మెట్ ధరించాలి

### - ట్రాఫిక్ సి.ఐ ప్రసాదరావు





పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 27

జిల్లా యస్.పి శ్రీ. షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాలమేరకు పులివెందుల డి.యస్.పి బుక్కే మురళి సూచనల మేరకు, గురువారం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు పూలఅంగళ్ళ సర్కిల్ నందు పులివెందుల టౌన్ యస్.ఐ తిమోతి నాలుగు రోడ్ల సర్కిల్ నందు మరియు ట్రాఫిక్ యస్.ఐ గంగాధరరెడ్డి ఓల్డ్ బస్టాండ్ సర్కిల్ నందు, ప్రజలు మరియు ముఖ్యముగా ఉద్యోగులు అందరూ ఖచ్చితంగా హెల్మెట్ ధరించుట విషయముగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈసందర్భముగాట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రసాద రావు మాట్లాడుతూమోటార్ సైకిల్ నడుపు వ్యక్తి మరియు వెనుక కూర్చున్నవ్యక్తి, ఇద్దరూ ఖచ్చితంగా హెల్మెట్ ధరించక పోవడము వలన ఎక్కువమంది రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోవడం మరియు అంగవైకల్యం పొందుతున్నారు. దేశములో ప్రతి రోజు సుమారు 28 మంది చొప్పున రోడ్డు ప్రమాదములో హెల్మెట్ ధరించక పోవడము వలనే ప్రాణాన్ని కోల్పోతున్నారని, కావున ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా వారిలో చైతన్యము నింపుటకు ఈ కార్యక్రమము చేపట్టడము జరిగినదని తెలిపారు. చాలామంది తక్కువ దూరమే కదా అని హెల్మెట్ వున్నా కూడా పెట్టుకోకుండా నిర్లక్ష్యము చేస్తుంటారని అలా చేయకుండా ఇంటినుండి బయటకు వెళితే హెల్మెట్ ధరించుట అలవాటు చేసుకోవాలని సూచించారు. అదేవిధముగా మైనర్ డ్రైవింగ్ మరియు ట్రిపుల్ రైడింగ్ నకు దూరముగా వుండాలని, ప్రతి వాహన చోదకుడు వ్యాలిడిటితో కూడిన ఆర్.సి, లైసెన్స్ మరియు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా ఇటువంటి అవగాహన కార్యక్రమాలు మరిన్ని చేపట్టి ప్రజల్లో చైతన్యము నింపుతామని తెలిపారు. ఈసందర్భముగా హెల్మెట్ ధరించని 19మంది వ్యక్తులను గుర్తించి వారికి జరిమానా విధించినట్లు తెలిపారు.

# ప్రజల కోసం పనిచేసే నాయకుడి పుట్టినరోజు-ప్రజా సేవకు మరో కొత్త ఉత్సాహం!"

### - సేవా స్ఫూర్తికి శుభాకాంక్షల వేడుక





సింహాద్రిపురం కదిలించే వార్త ఆగస్టు 27

కడప పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి 43వ జన్మదిన సందర్భంగా సింహాద్రిపురం మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో వైఎస్ఆర్సిపి నాయకులు , కార్యకర్తలు , ప్రజలు సమక్షంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించి, వైయస్ అవినాష్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేకును కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల ఇంచార్జ్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామ మోహన్ రెడ్డి , జిల్లా అధికార ప్రతినిధి బి ఎన్ బ్రహ్మానంద రెడ్డి , లు మాట్లాడుతూప్రజా సేవలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో నిండిన సుదీర్ఘ జీవితం కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. తెలుపుతూ, ప్రజల కోసం పనిచేసే నాయకుడి పుట్టినరోజు... ప్రజా సేవకు మరో కొత్త ఉత్సాహం నింపుతోందని తెలిపారు. ఈకార్యక్రమంలోకె. భాస్కర్ రెడ్డి , కరుణాకర్ రెడ్డి , ఏ భాస్కర్ రెడ్డి , ద్వారకనాథ్ రెడ్డి , శివారెడ్డి , బాబు రెడ్డి, విశ్వనాథరెడ్డి , ఆనందరెడ్డి , నర్సారెడ్డి , కృష్ణారెడ్డి, మధు రెడ్డి, చెన్నకేశవరెడ్డి , నీలవర్ధన్ రెడ్డి , తిరుమని రెడ్డి, అఖిల్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి , జనార్ధన్ రెడ్డి , అన్నం సురేష్ , మైనారిటీ నాయకులు నజీర్ , ముజుబుర్ , షబ్బీర్ , గౌస్ , హాజీవలి , బిలాల్ , షరీఫ్ , సోహైల్ , సమ్మద్ , మాబు , ఎస్సి నాయకులు ప్రసాద్, గోపి , నాగార్జున , మహేష్ , శివ , వినోద్ , రామకృష్ణ, దినేష్ , మారుతి , భవాని, వైఎస్ఆర్ సీపీ మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది

# గండి అంజన్న సన్నిధిలో ఎంపీ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలు

### -ఎంపీ పేరుతో ప్రత్యేక పూజలు.. 600 మంది భక్తులకు అన్నదానం

### -ఆయురారోగ్యాలతో ఉండాలని అంజన్నను వేడుకున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

గండి ఆగస్టు 27 (కదిలించే వార్త):

కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి 43వ జన్మదినాన్ని పురస్కరించుకుని పులివెందుల నియోజకవర్గంలోని గండి క్షేత్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. చక్రాయపేట మండల జేసీఎస్ కన్వీనర్ లోమడ రామాంజనేయులు రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గండిక్షేత్రంలోని శ్రీ వీరాంజనేయ స్వామివారి దేవస్థానంలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పేరుతో ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక అర్చన, పూజలు నిర్వహించారు. ఎంపీ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. అనంతరం స్వామివారి దర్శనానికి వచ్చిన 600 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాదం అందించి జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లోమడ రామాంజనేయులు రెడ్డి మాట్లాడుతూ వైఎస్ అవినాష్ రెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో సుదీర్ఘకాలం ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసి మరింతగా ప్రజల మన్ననలు పొందాలని కోరారు. ఎంపీ జన్మదిన వేడుకలను పులివెందుల నియోజకవర్గంలోని అభిమానులు, పార్టీ శ్రేణులు ఉత్సాహంగా నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గండి శ్రీ వీరాంజనేయ స్వామివారి దేవస్థానం మాజీ పాలకమండలి సభ్యుడు మధు, చక్రాయపేట ఎంపీపీ మాధవీ బాలకృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# పేద విద్యార్థుల పాలిట వరం 'పీఎం విద్యాలక్ష్మి యోజన'

**-ఆర్థిక ఇబ్బందులతో ఏ విద్యార్థి ఉన్నత విద్యకు దూరం కాకూడదన్నదే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం**

**-రూ.10 లక్షల వరకు పూచీకత్తు లేని విద్యా రుణాలు.. రూ.8 లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్న వారికి 3 శాతం వడ్డీ సబ్సిడీ**

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్

వేంపల్లె, ఆగస్టు 27 (కదిలించే వార్త): ప్రతిభావంతులైన పేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఉన్నత విద్యకు దూరం కాకుండా కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి విద్యాలక్ష్మి యోజనను అమలు చేస్తోందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. గురువారం వేంపల్లెలో ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా గుర్తింపు పొందిన ఉన్నత విద్యా సంస్థల్లో ప్రవేశం పొందిన విద్యార్థులకు బ్యాంకుల ద్వారా విద్యా రుణాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులకు నిర్దిష్ట అర్హతల ప్రకారం కేంద్ర ప్రభుత్వం వడ్డీ రాయితీ కల్పిస్తోందన్నారు. రూ.10 లక్షల వరకు పూచీకత్తు లేని విద్యా రుణాలు, కుటుంబ వార్షిక ఆదాయం రూ.8 లక్షల లోపు ఉన్న అర్హులైన విద్యార్థులకు 3 శాతం వడ్డీ సబ్సిడీ అందించే అవకాశం ఉందని వివరించారు. దేశంలోని టాప్ 860 ఉన్నత విద్యా సంస్థల్లో ప్రవేశం పొందే విద్యార్థులకు ఈ పథకం ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.గత ఏడాది కాలంలో 'పీఎం విద్యాలక్ష్మి' పోర్టల్ ద్వారా విద్యా రుణాల మంజూరులో గణనీయమైన మార్పులు వచ్చాయని హరిప్రసాద్ తెలిపారు. సుమారు 6.5 లక్షల దరఖాస్తుల్లో 3.3 లక్షల మందికి పైగా విద్యా రుణాలు మంజూరు కాగా, వాటి మొత్తం విలువ సుమారు రూ.36 వేల కోట్లు అని చెప్పారు.ఉన్నత విద్యను ప్రతి విద్యార్థికి అందుబాటులోకి




తీసుకురావాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతకు పీఎం విద్యాలక్ష్మి యోజన నిదర్శనమన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువు మధ్యలోనే ఆపివేయకూడదనే లక్ష్యంతో ఈ పథకం ఉపయోగపడుతుందని తెలిపారు.విద్యే అభివృద్ధికి పునాది అని, అర్హత ఉన్న ప్రతి పేద విద్యార్థి పీఎం విద్యాలక్ష్మి యోజనను సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యలో రాణించాలని గాలి హరిప్రసాద్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబోయిన రవియాదవ్, మాధవ తదితరులు పాల్గొన్నారు.

# తాగు, సాగు నీటి ఎద్దడిపై రవీంద్రనాథ్ రెడ్డికి వినతి

**-మాలంక, బొగ్గలంక, ముచ్చుకోన ప్రాంతాలకు నీటిని విడుదల చేయాలి**

**-బోర్లు ఎండిపోతుండటంతో రాబోయే రోజుల్లో తీవ్ర నీటి కష్టాలు:స్టేట్ ఫైనాన్స్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్**

**-సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన రవీంద్రనాథ్ రెడ్డి**

వేంపల్లె ఆగస్టు 27 (కదిలించే వార్త):

వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వేంపల్లె పరిసర ప్రాంతాల్లో నెలకొన్న తాగు, సాగునీటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ స్టేట్ ఫైనాన్స్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ పులివెందుల టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో పులివెందుల టీడీపీ ఇన్‌చార్జి రవీంద్రనాథ్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.వర్షాలు సక్రమంగా కురవకపోవడంతో భూగర్భ జలాలు గణనీయంగా తగ్గిపోతున్నాయని, ఇప్పటికే పలుచోట్ల బోర్లు ఎండిపోతున్నాయని షబ్బీర్ ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే రోజుల్లో వేంపల్లె పరిసర ప్రాంతాల్లో తాగునీటితో పాటు సాగునీటికి కూడా తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని వివరించారు.ముఖ్యంగా మాలంక, బొగ్గలంక, ముచ్చుకోన ప్రాంతాలకు నీటిని విడుదల చేసి, ఆయా ప్రాంతాల్లో నెలకొన్న నీటి ఎద్దడిని నివారించాలని కోరారు. ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు అందేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసి అవసరమైన చర్యలు



చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ప్రజా దర్బార్‌లో అందిన వినతిపై రవీంద్రనాథ్ రెడ్డి స్పందిస్తూ సమస్య తీవ్రతను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి నీటి ఎద్దడి నివారణకు అవసరమైన చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి (దిల్ మాంగే) యాసిన్, గంగాధర్, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# నందిపల్లిలో సామూహిక వరలక్ష్మీ వ్రత మహోత్సవం

**-శ్రీ నందీశ్వరాలయంలో వైభవంగా నిర్వహణ**

**-భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం, కుంకుమార్చన కార్యక్రమాలు**

వేంపల్లె, ఆగస్టు 27 (కదిలించే వార్త):

శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని వేంపల్లె మండలం నందిపల్లి గ్రామంలోని శ్రీ నందీశ్వరాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రత మహోత్సవాన్ని ఈ నెల 28న శుక్రవారం వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం 9.30 గంటల నుంచి సామూహిక వరలక్ష్మీ వ్రతం, కుంకుమార్చన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వరలక్ష్మీ వ్రతంలో పాల్గొనే మహిళలు సాంప్రదాయ వస్త్రధారణతో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.సుమంగళితనం, కుటుంబ సౌభాగ్యం, ఆరోగ్యం, శాంతి, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షిస్తూ మహిళలు సామూహికంగా వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించనున్నారు. అనంతరం కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.శ్రావణ మాసంలో నిర్వహిస్తున్న ఈ పవిత్ర కార్యక్రమానికి నందిపల్లి గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని



అమ్మవారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు.కార్యక్రమానికి హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రశస్త 2.0 యాప్‌పై ఉపాధ్యాయులకు అవగాహన

**-దివ్యాంగ, ప్రత్యేక అవసరాల పిల్లలను ముందుగానే గుర్తించేందుకు ఉపయోగకరం**

**-ఈ నెల 31లోపు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని 10 అవగాహన వీడియోలను వీక్షించాలి: ఎంఈఓలు**




వేంపల్లె ఆగస్టు 27 (కదిలించే వార్త):

పాఠశాలల్లోని దివ్యాంగులు, ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులను ముందుగానే గుర్తించి, వారి అవసరాలను ప్రాథమిక స్థాయిలో అంచనా వేసేందుకు ఉపయోగపడే ప్రశస్త 2.0 యాప్‌పై ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈఓ-1 శ్రీ వెంకటరామిరెడ్డి, ఎంఈఓ-2 శ్రీ స్టాలిన్ ఐజాక్ మాట్లాడుతూ.. ప్రశస్త 2.0 యాప్‌లో అందుబాటులో ఉన్న 10 అవగాహన వీడియోలను ప్రతి ఉపాధ్యాయుడు తప్పనిసరిగా వీక్షించాలని సూచించారు. ఈ నెల 31వ తేదీలోపు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన ప్రతి ఉపాధ్యాయుడు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, వీడియోలను వీక్షించి, అందులోని




అంశాలపై పూర్తి అవగాహన పెంచుకోవాలని తెలిపారు.ప్రశస్త 2.0 యాప్ ద్వారా చిన్నారుల్లో కనిపించే వివిధ అభ్యసన, అభివృద్ధి, ఇతర సమస్యలను ప్రారంభ దశలోనే ప్రాథమికంగా గుర్తించే అవకాశం ఉంటుందని వివరించారు. అవసరమైన సందర్భాల్లో సంబంధిత నిపుణుల సూచనలు, సహాయ సేవలు అందించేందుకు ఈ సమాచారం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ప్రతి పాఠశాలలో దివ్యాంగులు, ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంఈఓలు సూచించారు. వారిని సాధారణ విద్యా వ్యవస్థలో సమర్థంగా భాగస్వాములను చేయడంలో ప్రశస్త 2.0 యాప్ ఉపాధ్యాయులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.'ఎడ్యుకేషన్ ఫర్ ఆల్' లక్ష్యంతో ప్రతి చిన్నారికి సమానమైన విద్యా అవకాశాలు కల్పించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. చిన్నారుల్లో సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి, వారికి అవసరమైన సహాయాన్ని సకాలంలో అందించడం ద్వారా వారి విద్యాభివృద్ధికి మరింత తోడ్పడవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులతో పాటు భవిత పాఠశాల సిబ్బంది యశోద, సుజాత, ఐఈడీఎస్ఎస్ సిబ్బంది మస్తాన్‌వల్లి, స్వర్ణలత, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీయూకేటీ ఆర్‌కే వ్యాలీలో ఖేలో ఇండియా డైలాగ్

**- ప్రధాని మోదీ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న విద్యార్థులు**

**- క్రీడలతోనే శారీరక, మానసిక వికాసం**

**- డైరెక్టర్ ప్రొఫెసర్ విజయ ప్రకాశ్**



వేంపల్లె ఆగస్టు 27(కదిలించే వార్త):

ఆర్జీయూకేటీ ఆర్‌కే వ్యాలీ క్యాంపస్‌లో 'ఖేలో ఇండియా డైలాగ్' కార్యక్రమంలో భాగంగా "ఖేల్ కే బారే మేన్ పీఎం మోదీ కే సాత్" వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగాన్ని ఆలకించారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి, ఫిట్‌నెస్, క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ, 21వ శతాబ్దానికి అనుగుణంగా దేశంలో ఆధునిక క్రీడా వ్యవస్థను అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కేవలం పతకాలు సాధించడమే కాకుండా, యువశక్తిని ఏకతాటిపైకి తెచ్చి 'వికసిత్ భారత్' నిర్మాణంలో భాగస్వాములను చేయడమే ఖేలో ఇండియా ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.ఆర్‌కే వ్యాలీ డైరెక్టర్ ప్రొఫెసర్ విజయ ప్రకాశ్ మాట్లాడుతూ, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసానికి, నాయకత్వ లక్షణాలకు ఎంతో దోహదపడతాయని తెలిపారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ డి. కోనప్ప ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కడప స్టెప్ మేనేజర్ వి.వి. సుబ్బరాయుడు, సూపరింటెండెంట్ రఘుపతి రావు, అంతర్జాతీయ హ్యాండ్‌బాల్ క్రీడాకారుడు సాయి కిషోర్ రెడ్డి, జాతీయ క్రీడాకారిణి భవాని, మై భారత్ ప్రతినిధి సుబ్బయ్య, ఆర్‌కే వ్యాలీ ఫిజికల్ డైరెక్టర్లు బాల ఓబయ్య, డాక్టర్ షమ్షాద్ బేగంలతో పాటు అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## రేషన్ బస్తాలపై క్యూఆర్ కోడ్ విధానాన్ని రద్దు చేయాలి

**-డీలర్లపై అదనపు భారం మోపడం సరికాదు**

**-వేంపల్లె తహశీల్దారుకు రేషన్ డీలర్ల వినతి**

**-సాంకేతిక సమస్యలు, తరుగు నష్టాలతో ఇబ్బందులు పడుతున్నాం: డీలర్లు**



వేంపల్లె ఆగస్టు 27 (కదిలించే వార్త):

రేషన్ బియ్యం బస్తాలపై కొత్తగా అమలు చేయనున్న క్యూఆర్ కోడ్ స్కానింగ్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం వేంపల్లె తహశీల్దారుకు సంఘం ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు.సెప్టెంబరు నెల నుంచి సరఫరా చేయనున్న 10 శాతం ఫోర్టిఫైడ్ రైస్ బస్తాలపై క్యూఆర్ కోడ్ స్కాన్ చేయాలనే ఆదేశాలు డీలర్లపై అదనపు భారాన్ని మోపుతున్నాయని సంఘం ప్రతినిధులు తెలిపారు. మండల స్థాయి స్టాక్ పాయింట్ల వద్ద సరుకు నిర్వహణకు సంబంధించిన ప్రక్రియలో కాకుండా కేవలం రేషన్ డీలర్లపైనే ఈ నిబంధనను అమలు చేయడం సరికాదని పేర్కొన్నారు.చాలామంది రేషన్ డీలర్ల వద్ద ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్లు లేకపోవడంతో పాటు డిజిటల్ పరిజ్ఞానం కూడా పరిమితంగా ఉందని తెలిపారు. ప్రత్యేక యాప్ ద్వారా ప్రతి బస్తాను స్కాన్ చేయడం, గ్రామీణ ప్రాంతాల్లో నెట్‌వర్క్, సర్వర్ సమస్యలు ఎదురైతే రేషన్ పంపిణీ ఆలస్యమయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రతి నెలా ఒక్కో డీలర్ 100 నుంచి 300 కిలోల వరకు తరుగు నష్టాన్ని భరిస్తున్నామని సంఘం ప్రతినిధులు తెలిపారు. ఇప్పటికే తరుగు నష్టాలతో ఇబ్బందులు పడుతున్న తమపై క్యూఆర్ కోడ్ స్కానింగ్ వంటి అదనపు ప్రక్రియను రుద్దడం వల్ల ఆర్థికంగా మరింత నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.సరుకును దిగుమతి చేసుకునే సమయంలో ఒకసారి, ఇ-పాస్ యంత్రాల ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేసే సమయంలో మరోసారి స్కానింగ్ చేయాల్సి వస్తే పనిభారం పెరగడంతో పాటు సాంకేతిక సమస్యల కారణంగా పంపిణీలో జాప్యం జరిగే అవకాశం ఉందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 29,796 మంది రేషన్ డీలర్ల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, డీలర్లకు ఇబ్బందికరంగా మారనున్న క్యూఆర్ కోడ్ స్కానింగ్ విధానాన్ని పునఃసమీక్షించి వెంటనే ఉపసంహరించుకోవాలని తహశీల్దారును కోరారు.

## జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు చెకుముకి టాలెంట్ టెస్టు కు ఎంపిక

సింహాద్రిపురం కదిలించే వార్త ఆగస్టు 27 సింహాద్రిపురం లో జిల్లా పరిషత్ హై స్కూల్ నందు జరిగిన చెకుముకి మండల టాలెంట్ టెస్టు కు 8 వ తరగతి నుండిదీ.హాసిని,9 వ తరగతి నుండి జె .శ్రీనివాస్,10 వ తరగతి నుండి టి. లాస్య లహరి లు విజేతలు ఎంపిక కావడం జరిగిందని హెడ్మాస్టర్ రవీంద్ర పేర్కొన్నారు.ఈ సందర్భంగా అధ్యాపక సిబ్బందివిజేతలకు అభినందనలు తెలియజేస్తూ చదువులతో పాటు అన్ని రంగాలలో విద్యార్థులు ముందుకు రాణించాలని ప్రోత్సహించారు.ఈకార్యక్రమం లో ఉపాధ్యాయులుఉపాధ్యాయులు పద్మనాభరెడ్డి,సూర్య చంద్రారెడ్డి ,జయ ప్రకాశ్ రెడ్డి, పవన్ కుమార్, రామాంజనే యలు పాల్గొని అభినందనలు తెలిపారు



# పేద ప్రజల సంక్షేమ సారథి ఎంపీ అవినాష్ రెడ్డి

**-ఘనంగా వై.ఎస్. అవినాష్ రెడ్డి గారి 42వ జన్మదిన వేడుకలు**

పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 27

పేద ప్రజల అభ్యున్నతిని మరియు సంక్షేమాన్ని ఆకాంక్షించే యువతరం నాయకుడు ఎంపీ అవినాష్ రెడ్డి అని పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. వై.ఎస్. అవినాష్ రెడ్డి 42వ జన్మదిన వేడుకలను మాజీ కౌన్సిలర్ కోడి రమణ మరియు రాయుడు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా వై.ఎస్. మనోహర్ రెడ్డి మరియు చవ్వ దుష్యంత్ రెడ్డి పాల్గొని కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చారు.ఈ సందర్భంగా 42 కేజీల భారీ కేక్‌ను వై.ఎస్. మనోహర్ రెడ్డి, చవ్వ దుష్యంత్ రెడ్డి చేతుల మీదుగా కట్ చేసి, జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలందరికీ అల్పాహారం ఏర్పాటు చేసి ఆత్మీయంగా ఆతిథ్యం



అందించారు. ఈ వేడుకలు పులివెందుల మాజీ మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, పులివెందుల పట్టణ అధ్యక్షులు హాల్ గంగాధర్ రెడ్డి, కనక,రెడ్డి, మల్లీ, అరవింద్, చందు, తరుణ్ తదితర వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అంధత్వాన్ని తగ్గిద్దాం -- నేత్రదానాన్ని పెంచుదాం

### -మహిళా విద్యార్థుల భారీ అవగాహన ర్యాలీ -- ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి





పులివెందుల, కదిలించే వార్త ఆగస్టు 27:

జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా గురువారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు నేత్రదానంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు భారీ ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ శ్రీనిత మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, "అంధత్వాన్ని తగ్గిద్దాం -- నేత్రదానాన్ని పెంచుదాం" అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఒక వ్యక్తి నేత్రదానం చేయడం ద్వారా ఇద్దరు అంధులకు వెలుగు ప్రసాదించవచ్చని, సమాజంలో నేత్రదానంపై మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. వైస్ ప్రిన్సిపల్ శ్రీనిత మాట్లాడుతూ, నేత్రదానం పట్ల ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, మరణానంతరం నేత్రదానం చేయడం ద్వారా అంధుల జీవితాల్లో వెలుగు నింపవచ్చని తెలిపారు. విద్యార్థినులు చేపట్టిన ఈ అవగాహన ర్యాలీ ప్రజల్లో నేత్రదానంపై చైతన్యం కలిగించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.

విద్యార్థినులు కళాశాల ప్రాంగణం నుండి ప్రారంభించిన ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగింది. "నేత్రదానం మహాదానం", "నేత్రదానం చేద్దాం -- అంధులకు చూపు ఇద్దాం", "మరణానంతరం నేత్రదానం చేయండి -- జీవితాలను వెలిగించండి" వంటి నినాదాలతో ప్రజలను చైతన్యపరిచారు. ర్యాలీని చూసిన ప్రజలు విద్యార్థినుల సేవాభావాన్ని అభినందించారు. ర్యాలీ అనంతరం పూల అంగళ్ల కూడలిలో విద్యార్థినులు మానవహారంగా ఏర్పడి నేత్రదానం యొక్క ప్రాముఖ్యతను చాటిచెప్పారు. అనంతరం అందరూ కలిసి నేత్రదాన ప్రతిజ్ఞ చేశారు. మరణానంతరం తమ నేత్రాలను దానం చేసి అంధులకు వెలుగు నింపేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ, నేత్రదానం ద్వారా ఎన్నో కుటుంబాల్లో ఆశాకిరణాలు వెలిగించవచ్చని తెలిపారు. నేత్రదానం గురించి అపోహలను తొలగించి ప్రతి కుటుంబం నేత్రదానానికి ముందుకు రావాలని కోరారు. డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి సహకారంతో జిల్లాలో నేత్రదానంపై మరింత విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ అధికారులు శ్రీనివాసులు, ఓబుల్ రెడ్డి, డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి ప్రతినిధులు, స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ అరవింద్ కుమార్, సేవాసమితి సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఎంపీ అవినాష్ రెడ్డికి సకల దేవతల ఆశీస్సులు కలగాలి

### -సేవా కార్యక్రమాలతో పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలు

### - మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్ ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు, కేక్ కటింగ్





పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 27

కడప పార్లమెంట్ సభ్యుడు అవినాష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని నాయకులు మరియు కార్యకర్తలు వివిధ సేవా కార్యక్రమాలు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్ ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, దుష్యంత్ రెడ్డి మరియు ఇతర వైకాపా నేతల హాజరుతో రజక కాలనీ నందు వరప్రసాద్ ఆధ్వర్యం లో కేక్ కట్టింగ్ మరియు కాలనీ వాసులకు అల్పాహారం, స్థానిక భాకరాపురం నందు కేక్ కటింగ్ మరియు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఇంచార్జ్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా పులివెందుల అభివృద్ధిలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి మరియు సంక్షేమాన్ని అందించడంలో అవినాష్ రెడ్డి తన శక్తి మేరా కృషి చేశారనడంలో అతిశయోక్తి ఎంత మాత్రం లేదని, అవినాష్ రెడ్డికి సకల దేవతల ఆశీర్వాదాలు మెండుగా ఉండి మరింతకాలం ప్రజాసేవకు పాటుపడే విధంగా ప్రజల ఆశీర్వదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల పట్టణ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, దాసరి చంద్రమౌళి, రాజశేఖర్, ఓ రసూల్ ఇతర వైకాపా నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవా తత్పరునికి ఘనంగా జన్మదిన వేడుకలు



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 27 కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి జన్మదిన సందర్భంగా గురువారం కేక్ కటింగ్ కార్యక్రమం వైసిపి, మున్సిపల్ విభాగం అధ్యక్షుడు కొంగనపల్లి రవిశంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిధులుగావైయస్ మనోహర్ రెడ్డి , చవ్వా దుష్యంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరు కావడం జరిగింది, మున్సిపల్ విభాగం అధ్యక్షుడు కొంగనపల్లి రవిశంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిస్తూ కేక్ కట్ చేసి ఎంపీ అవినాష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ప్రజా ప్రతినిధులను కొంగనపల్లి రవి దుశాల్వాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, మునిసిపల్ విభాగం కార్యదర్శి విజయ భాస్కర్ రెడ్డి ( బస్సు భాస్కర్), మాజీ కౌన్సిలర్లు కోడి రమణ,పద్మనాభ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, బీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట్లూరు సుదర్శన్, సీనియర్ నాయకులు తేర్నాంపల్లి భాస్కర్ రెడ్డి, సోషల్ మీడియా రాష్ట్ర సెక్రటరీ విజయ్ కుమార్, నియోజకవర్గ బీసీ అధ్యక్షుడు కార్తీక్, యువజన విభాగం జిల్లా కార్యదర్శి లక్ష్మరెడ్డి, జిల్లా ప్రచార విభాగం కార్యదర్శి దేవర శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు సాక్షి శ్రీనివాసులు , ఇగనూరుబాబు రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి రవికుమార్, యువ నాయకుడు ఆది రెడ్డి, బీసీ జిల్లా కార్యదర్శి కనక గంగాధర్, మరియు వైఎస్ఆర్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రజా సేవకు కొత్త ఉత్సాహం ఎంపీ అవినాష్ రెడ్డి



పులివెందుల రూరల్ కదిలించే వార్త ఆగస్టు 27 పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి 43వ జన్మదినోత్సవం సందర్భంగా పద్మనాభ రెడ్డి లక్ష్మీ ప్రసన్న దేవి ఆధ్వర్యంలో పులివెందుల నగరిగుట్ట 26వార్డ్ లో కేక్ కటింగ్ స్వీట్ పంపిణి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వైయస్ మనోహర్ రెడ్డి , దుస్వంత్ రెడ్డి మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వార్డు ప్రజలు మహిళలు ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఎంపీ అవినాష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ , అనునిత్యం ప్రజాసేవే తన లక్ష్యంగా పనిచేసే ప్రజా సేవా తత్పరునికి ముందుగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, అదేవిధంగా సకల దేవతల అనుగ్రహంతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకుంటూ ప్రజలకు సేవలు అందించాలని భగవంతుని వేడుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల పట్టణ ఉపాధ్యక్షుడు పార్లపల్లి కిషోర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీస్, మాజీ కో ఆప్షన్ చంద్రమౌళి, మస్తాన్ మాజీ కౌన్సిలర్ గుల్జార్ బేగం, లోకేష్, హిమంబి 26వ వార్డు ప్రజలు అభిమానులు శ్రేయోభిలాషులు చిన్నారులు తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణ జడ్చర్లలో ఎంపీ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలు



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 27

తెలంగాణ రాష్ట్రంలో జడ్చర్లలో ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలను పులివెందుల మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కంచర్ల సర్వోత్తమ్ రెడ్డి ఎంపీ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి జన్మదిన కేకును ప్రజల మధ్యలో కట్ చేసి ఎంపీ అవినాష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ అవినాష్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రజలు కూడా ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్టు ఆయన తెలిపారు. ఆయన వేడుకలను తెలంగాణలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.

# అంధులకు అల్పాహారం, దుప్పట్ల పంపిణీ



పులివెందుల, కదిలించే వార్త ఆగస్టు 27:

కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి 43వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని తొండూరు మండలం మల్లేల గ్రామానికి చెందిన గౌరీగాళ్ల పుల్లయ్య ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. పులివెందుల పట్టణం లోని వీర నారాయణ స్వామి అంధుల ఆశ్రమంలో నివసిస్తున్న అంధులకు అల్పాహారం మరియు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా తొండూరు మండల ఇన్‌ఛార్జి వైయస్ మదన్ మోహన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిన్నప్ప, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు చేతుల మీదుగా లబ్ధిదారులకు దుప్పట్లు, అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి జన్మదినాన్ని సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజంలోని నిరుపేదలు, దివ్యాంగులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు రామ్ మోహన్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి సభ్యులు చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# రేకలకుంటలో ఘనంగా హరికృష్ణ నాయుడు వివాహం

### -నూతన వధూవరులను ఆశీర్వదించిన టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కానాల మల్లికార్జున రెడ్డి



బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త ఆగస్టు 27 మండలంలోని రేకలకుంట గ్రామంలో టీడీపీ కార్యకర్త కిష్టిగారి వెంకటేష్ కుమారుడు హరికృష్ణ నాయుడు వివాహ వేడుక గురువారం ఘనంగా జరిగింది. ఈ శుభకార్యానికి కడప జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు కానాల మల్లికార్జున రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నూతన దంపతులు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో పాటు స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని నవదంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

# శిరిడి సాయిబాబాకి విశేష పూజలు

# ప్రత్యేక అలంకరణలో సాయినాధుడు



పులివెందుల అర్బన్ కదిలించే వార్త ఆగస్టు 27 పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో మొట్టమొదటిగా కొలువైన శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం షిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. శ్రావణమాస సందర్భంగా ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో సాయినాధునికి ఉదయం కాగడ హారతి, పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి, తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు . మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి సాయంకాలం 6 గంటలకు సంధ్య హారతి రాత్రి 9 గంటలకు శేజ హారతులు స్వామివారికి అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయంలో భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు విశేషంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని తెలియజేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు

# 50 వేల రూపాయల అన్నదాన విరాళంతో వైఎస్ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలు


### -అభిమాన నాయకునికి ఆశీస్సులు అందజేసిన 20 వార్డు ప్రజలు



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 27

జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి జన్మదినాన్ని వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరారెడ్డి 50 వేల రూపాయల అన్నదాన విరాళాన్ని నిర్వాహకులకు అందజేశారు. 20వ వార్డులో ఎంపీ అవినాష్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని వీరారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి మరియు దుష్యంత్ రెడ్డి ల సమక్షంలో కేక్ కట్ చేసి అవినాష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా 20వ వార్డు గజానన సేవా సమితి కమిటీ సభ్యులకు అన్నదాన కార్యక్రమం నిర్వహణ నిమిత్తం ?50,016 విరాళాన్ని, వైఎస్ మనోహర్ రెడ్డి మరియు దుశ్యంత్ రెడ్డి చేతుల మీదుగా వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఇరికిరెడ్డి వీరా రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, ఓ రసూల్, జయరాం, వెంకటపతి ఇతర వైకాపా నేతలు తదితరులు పాల్గొన్నారు

## వైఎస్ అవినాష్ రెడ్డి జన్మదిన కాళీఘాట్ కాళీమాత ఆలయంలో ప్రత్యేక పూజలు



తొండూరు కదిలించే వార్త ఆగస్టు 27కడప పార్లమెంట్ సభ్యులు, అభిమాన నాయకులు వైఎస్ అవినాష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని వైఎస్సార్‌సీపీ కడప జిల్లా ఉపాధ్యక్షులు డి.వి. శశికాంత్ రెడ్డి కోల్‌కతాలోని ప్రసిద్ధ కాళీఘాట్ కాళీమాత ఆలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా డి.వి. శశికాంత్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. శ్రీ వైఎస్ అవినాష్ రెడ్డి కి అమ్మవారి సంపూర్ణ ఆశీస్సులు లభించాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.అలాగే ప్రజాసేవలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ, ప్రజల కోసం మరింత అంకితభావంతో పనిచేసే శక్తి, సామర్థ్యాలను అమ్మవారు ప్రసాదించాలని ప్రార్థించారు. భవిష్యత్తులో వైఎస్ అవినాష్ రెడ్డి మరెన్నో ఉన్నత పదవులు, బాధ్యతలు చేపట్టి ప్రజలకు మరింత సేవ చేయాలని కోరుతూ కాళీమాత ఆశీస్సులు తీసుకున్నారు. వైఎస్ అవినాష్ రెడ్డి జన్మదినం సందర్భంగా నిర్వహించిన ఈ ప్రత్యేక పూజల ద్వారా ఆయనకు అమ్మవారి కృప, ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని శశికాంత్ రెడ్డి ఆకాంక్షించారు.

# కమల్ అమృత్ వాణి-240



ఏకతా బలమిత్యాహుర్విభేదో దుర్బలస్య హి ।
సమైక్యేన జనాః సర్వే ప్రగతేః పంథానమాశ్రయేత్ ॥

తాత్పర్యం.

ఏకతలోనే సమాజానికి నిజమైన బలం ఉంటుంది. విభేదాలు మనుషులను బలహీనులను చేస్తాయి. కలిసి ఆలోచిస్తే పెద్ద సమస్యలకు కూడా పరిష్కారాలు కనుగొనవచ్చు. ఒకరి శక్తికి మరొకరి సహకారం తోడైతే సామూహిక బలం పెరుగుతుంది. కుటుంబంలోనూ, సమాజంలోనూ పరస్పర సహకారం అవసరం. స్వార్థాన్ని పక్కనపెట్టి సమష్టి ప్రయోజనాన్ని కోరాలి. ఐక్యత ఉన్న చోట అభివృద్ధికి మార్గాలు సులభమవుతాయి. ఏకతే శక్తి; ఐక్యతే ప్రగతికి పునాది.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'


# కడప ఎంపీ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలు



బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త ఆగస్టు 27

కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి సూచనల మేరకు, మండల ఉపాధ్యక్షుడు ఎత్తపు సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ మైదుకూరు నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు భూమిరెడ్డి బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా ఎంపీ అవినాష్ రెడ్డి కేక్ కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎంపీ అవినాష్ రెడ్డి ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు జీవిస్తూ ప్రజలకు మరిన్ని సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో పార్టీ నాయకులు భూమిరెడ్డి శివ నారాయణరెడ్డి, చెంచయ్యగారిపల్లె రామ్మోహన్‌రెడ్డి, సిద్దు, రమణారెడ్డి, బద్దెల శ్యాంసుందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఎత్తపు సుదర్శన్‌రెడ్డి, ఉత్పత్తి గోపాల్‌రెడ్డి, ఉత్పత్తి సుబ్బారెడ్డి, నాగిరెడ్డి, నరసింహారెడ్డి, సోమిరెడ్డిపల్లె బిఎల్ఓ సుబ్బారెడ్డి, లక్ష్మీరెడ్డి, పంచాయతీ యూత్ ప్రెసిడెంట్ వనిపెంట రామ్మోహన్‌రెడ్డి, పంచాయతీ జనరల్ సెక్రెటరీ పెసల రవిశంకర్‌రెడ్డి, రమా సీను, రమణయ్య, ప్రభాస్, చెన్నకేశవరెడ్డి, భరత్‌కుమార్‌రెడ్డి, కల్లూరి ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ ఆసుపత్రుల్లో మరింత మెరుగైన వైద్య సేవలు
## -టీటీడీ చైర్మన్ శ్రీ బీ.ఆర్.నాయుడు



తిరుపతి కదిలించే వార్త 27 ఆగస్టు

తిరుమలలో టీటీడీ ఆసుపత్రుల్లో మరింత మెరుగైన వైద్య సేవలు అందిస్తామని టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు తెలియజేశారు. స్విమ్స్ నూతన డైరెక్టర్ గా నియమితులైన డాక్టర్ జగదీష్ గురువారం ఉదయం తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ జగదీష్ ను చైర్మన్ అభినందించారు. అనంతరం చైర్మన్ విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు స్విమ్స్ హాస్పిటల్ కు డాక్టర్ జగదీష్ ను డైరెక్టర్ గా నియమించడం జరిగిందన్నారు. చాలా అనుభవజ్ఞులైన, గొప్ప పేరు, దూరదృష్టి గల వైద్యులైన డాక్టర్ జగదీష్ నేతృత్వంలో స్విమ్స్ ఆసుపత్రిలో అత్యున్నతమైన వైద్య సేవలు అందుతాయని తెలిపారు. స్విమ్స్ ఆసుపత్రిని కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేస్తున్నామని, త్వరలో చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకొస్తామని తెలియజేశారు. స్విమ్స్ నూతన డైరెక్టర్ డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు సంకల్పం మేరకు, చైర్మన్ బిఆర్ నాయుడు, ఈఓ రవిచంద్ర సూచనలు ప్రకారం స్విమ్స్ ఆసుపత్రిని అభివృద్ధి చేస్తామని చెప్పారు. తిరుపతిని ఇంటిగ్రేటెడ్ మెడికల్ హబ్ గా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు శ్రమిస్తామని, స్విమ్స్ ఆసుపత్రిలో వైద్యంపై రోగుల్లో నమ్మకం కలగించి ఎప్పటికప్పుడు అత్యాధునిక వైద్యం అందించే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్టీఆర్ వైద్యసేవలను మరింత విస్తరించి పేదరోగులకు ఆర్థిక భారం తగ్గిస్తామని తెలియజేశారు.

# పిచ్చాటూరు మండలంలో
# రీ-సర్వే ప్రక్రియ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

తిరుపతి రూరల్ కదిలించే వార్త 27 ఆగస్టు

తిరుపతి జిల్లా పిచ్చాటూరు మండలం కీళపూడి గ్రామంలో కొనసాగుతున్న భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని గురువారం మధ్యాహ్నం శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాష్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగార్జునతో కలిసి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పరిశీలించారు. గ్రామంలో చేపడుతున్న భూముల రీ-సర్వే ప్రక్రియ, సర్వే పనుల పురోగతి, రైతులకు అందుతున్న సేవలు తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కీళపూడి గ్రామానికి చెందిన రైతు హేమాద్రి పొలంలో జరుగుతున్న భూముల రీ-సర్వే ప్రక్రియను పరిశీలించారు. సర్వే అధికారులు చేపడుతున్న కొలతలు, భూమి వివరాల నమోదు, సంబంధిత రికార్డుల పరిశీలన తదితర ప్రక్రియలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం రైతు హేమాద్రితో మాట్లాడి ఆయన సాగు చేస్తున్న భూమి, పంటల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతుతో మాట్లాడిన కలెక్టర్ ఏటా ఎన్ని పంటలు సాగు చేస్తారని, ఏయే రకాల పంటలను సాగు చేస్తున్నారని వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా ఎకరాకు వరి దిగుబడి ఎన్ని బస్తాలు వస్తుందని, పంటలకు అవసరమైన నీరు సరిపడా అందుబాటులో ఉందా, సాగునీటి వసతులు ఎలా ఉన్నాయి తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. భూముల రీ-సర్వే ద్వారా రైతుల భూములకు సంబంధించిన హక్కులు, సరిహద్దులు, విస్తీర్ణం తదితర వివరాలు కచ్చితంగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులైన రైతులందరి వివరాలను సక్రమంగా నమోదు చేసి, ఇ-కేవైసీ ప్రక్రియను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని సూచించారు. భూముల రీ-సర్వే ప్రక్రియలో ప్రతి దశను నిబంధనల ప్రకారం పూర్తి చేసి, భూ రికార్డుల్లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సర్వే సమయంలో రైతుల నుంచి అవసరమైన వివరాలను సేకరించి, సంబంధిత రికార్డులతో వాటిని సరిచూసుకోవాలని తెలిపారు. రీ-సర్వే పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్దేశిత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలన్నారుఈ కార్యక్రమంలో పిచ్చాటూరు తహసీల్దార్ వై. చంద్రబాబు నాయుడు, సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది, సంబంధిత అధికారులు మరియు ఇతర సిబ్బంది, రైతుల పాల్గొన్నారు.



# జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి దీర్ఘాయుష్షుతో వర్ధిల్లాలి

## - జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ కౌన్సిలర్ లక్ష్మీ భార్గవి

పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 27 ప్రజల మనిషి అందరివాడు అయినటువంటి జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి దీర్ఘాయుష్షుతో వర్ధిల్లాలని 22వ వార్డు మాజీ కౌన్సిలర్ లక్ష్మీ భార్గవి పేర్కొన్నారు. గురువారం అవినాష్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని 22వ వార్డు పరిధిలో లక్ష్మీ భార్గవి ఆధ్వర్యంలో మనోహర్ రెడ్డి, దుష్యంత్ రెడ్డి మరియు ఇతర వైకాపా నేతల ఆధ్వర్యంలో అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పులివెందుల ప్రజానీకానికి అవినాష్ రెడ్డి అందించిన సేవలను వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప పులివెందుల పట్టణ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి ఉపాధ్యక్షుడు కిషోర్ శ్రీరామ్ సుబ్బయ్య రమేష్ మరియు ఇతర వైకాపా నేతలు ప్రజలు పాల్గొన్నారు. సందర్భంగా కార్యక్రమం విజయవంతం సహకరించిన వార్డు ప్రజలకి లక్ష్మీ భార్గవి కృతజ్ఞతలు తెలియజేశారు.



# వేంపల్లెలో విజిబుల్ పోలీసింగ్.. ఆక్రమణల తొలగింపు

## ప్రభుత్వ ఆసుపత్రి నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు ఫుట్ పెట్రోలింగ్





వేంపల్లె ఆగస్టు 27 (కదిలించే వార్త):

వేంపల్లె పట్టణంలో ట్రాఫిక్ రాకపోకలు సజావుగా సాగేందుకు విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించి రహదారులపై ఉన్న ఆక్రమణలను తొలగించినట్లు వేంపల్లె సీఐ టీ. నరసింహులు తెలిపారు. గురువారం ప్రభుత్వ ఆసుపత్రి నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు పోలీసులు ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారులపై వాహనాల రాకపోకలకు ఆటంకంగా ఉన్న ఆక్రమణలను గుర్తించి తొలగించారు. దీంతో ప్రధాన రహదారిపై ట్రాఫిక్ సజావుగా సాగేందుకు మార్గం సుగమమైంది. పట్టణంలో రద్దీ ప్రాంతాలు, ప్రధాన రహదారులపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని సీఐ నరసింహులు తెలిపారు. వాహనదారులు, పాదచారులకు ఇబ్బందులు కలిగించే విధంగా రహదారులను ఆక్రమించుకోవద్దని వ్యాపారులు, ప్రజలకు సూచించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రజల భద్రతే లక్ష్యంగా విజిబుల్ పోలీసింగ్‌ను కొనసాగిస్తామని సీఐ టీ. నరసింహులు స్పష్టం చేశారు. రహదారులపై ఆక్రమణలు చేసి రాకపోకలకు అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# బ్రహ్మంగారిమఠంలో జగన్మాత ఈశ్వరి దేవి ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభం

## -శాస్త్రోక్తంగా వినాయక విగ్రహ తొలగింపు (ఉద్వాసన) పూజలు

బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త ఆగస్టు 27

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామివారి మఠంలో వెలసిన జగన్మాత శ్రీ ఈశ్వరి దేవి అమ్మవారి దేవాలయ పునర్నిర్మాణ పనులు అత్యంత భక్తిశ్రద్ధలు, వేదమంత్రాల నడుమ వైభవంగా ప్రారంభమయ్యాయి. గుడి పునర్నిర్మాణంలో భాగంగా ఆలయంలోని విగ్రహాలను తాత్కాలికంగా వేరే చోటికి తరలించే 'ఉద్వాసన' కార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా ముందుగా విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు, హోమాలు చేశారు. పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా సాగాలని ప్రార్థిస్తూ, మొదటగా శ్రీ వినాయకస్వామివారి విగ్రహానికి భక్తిశ్రద్ధలతో ఉద్వాసన పలికారు. ఆలయ నిర్మాణం పూర్తయ్యేంతవరకు దేవతామూర్తులను తాత్కాలిక బాలాలయంలో ప్రతిష్ఠించి, పూజలు, నైవేద్యాలు యథావిధిగా కొనసాగిస్తామని అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మఠం ప్రతినిధులు, వేద పండితులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



త్వరలోనే నూతన శోభతో రూపుదిద్దుకోనున్న ఈశ్వరి దేవి అమ్మవారి ఆలయ నిర్మాణం త్వరితగతిన పూర్తికావాలని భక్తులు కోరుకున్నారు.

# రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం ప్రజలందరికీ అవసరమైనది.

## .....బాధితులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండ
## .....నియోజకవర్గ ఇన్చార్జి నరేన్ రామానుజన్ రెడ్డి






కమలాపురం కదిలించే వార్త ఆగస్టు 27 రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి బాధితులకు వైయస్సార్ సిపి అండగా ఉంటుందని కమలాపురం లో జరుగుతున్న ఆర్.ఓ.బి నిర్మాణ పనుల నియోజకవర్గం ఇంచార్జ్ నరేంద్ర రామానుజన్ రెడ్డి ప్రాంతాన్ని పరిశీలించారు అనంతరం వైయస్సార్ సిపి నాయకులతో కలిసి బాధితులతో చెర్చించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం ప్రజలందరికీ అవసరమైనది. అభివృద్ధి జరుగుతుంటే అన్ని పార్టీలు సహకరించాలన్నది వాస్తవమే సహకరిస్తాం. కానీ ఆర్ఓబి నిర్మాణ విధానంలో అందరికీ భిన్నాభిప్రాయాలు ఉన్నాయన్నారు కాంపోజిషన్ ఇవ్వకుండానే పనులు ప్రారంభించడం సరైన విధానం కాదని 39 కోట్లతో నిర్మిస్తున్న రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జికి అప్రోచ్ రోడ్డు లేకుండా పనులు చేయడం దుర్మార్గమన్నారు. ప్రజలకు అవసరమైన సర్వీస్ రోడ్డు ను ఏర్పాటు చేసి ఆర్.ఓ.బి పనులు చేపట్టాలి. అడిగేవారు లేరని ఇష్టా రాజ్యంగా పనులు చేయడం దారుణమన్నారు. నష్ట పరిహారం ఇస్తే బాధితులు తామే స్వచ్ఛందంగా వారి నిర్మాణాలు తొలగిస్తామని చెబుతున్నారు. అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు. గత వైయస్సార్ సిపి ప్రభుత్వ హయాంలో జరిగిన రోడ్డు వైండింగ్ పనులలో బాధితులకు పరిహారం ఇచ్చిన తరువాతే రోడ్డు పనులు చేశామన్నారు. గత ప్రభుత్వా హయం లో చేసినట్లే ప్రస్తుతం కూడా చేయాలని ప్రజలు అడుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం కావచ్చు స్థానిక ఎమ్మెల్యే కావచ్చు వారిని ఆదుకోవాలని వైయస్సార్సీపి తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. 2021లో వున్న విలువ ప్రకారం కాంపోజిషన్ ఇస్తామంటే సరిపోదు. ఆర్ఓబి వర్క్ కు ఇప్పటికే నాలుగు సార్లు ఎస్టిమేషన్ వేసి రేట్లు పెంచారు. బాధితులకు ఇప్పుడున్న వ్యాల్యూ ప్రకారం పరిహారం ఇవ్వలేరా రేట్లు పెంచి ఇచ్చేంతవరకు బాధితుల అండగా వైయస్సార్ సిపి పోరాటం చేస్తుంది. డీకేటి స్థలంలో ఇల్లు నిర్మించుకున్న వారికి కూడా నష్టపరిహారం ఇవ్వాలన్నారు మానవతా దృక్పథంతో ఆలోచించి నిరాశీయులకుల ఇందిరమ్మ కాలనీలో ఆశ్రమం కల్పించాలి. చంద్రన్న కాలనీలని పెట్టి నిరాశీయులకు పునరావాసం కల్పించినా మాకు అభ్యంతరం లేదన్నారు. బాధితుల డిమాండ్లు న్యాయపరమైనవి వారి కోసం ఎందాకైనా వైఎస్ఆర్సిపి తోడుగా ఉంటుంది. బాధితులు అధైర్య పడాల్సిన అవసరం లేదు మేం మీకు తోడుగా ఉంటామని నియోజకవర్గ ఇన్చార్జ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలు

## -పాల్గొన్న నియోజకవర్గ ఇన్చార్జ్ నరేన్ రామానుజన్ రెడ్డి



కమలాపురం కదిలించే వార్త ఆగస్టు 27

కమలాపురం నగర పంచాయతీలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ ఇంచార్జ్ నరేన్ రామాంజులు రెడ్డి ఆధ్వర్యంలో కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సంబటూరు ప్రసాద్ రెడ్డి బాలుర క్షేత్రాలయం నందు కేక్ కట్ చేసి వారికి అల్పాహారం ఏర్పాటు చేశారు. నగర పంచాయతీలోని సి హెచ్ సి లో రోగులకు పండ్లు బ్రెడ్లు నియోజకవర్గ ఇన్చార్జి చేతుల మీదుగా పంపిణీ చేశారు. మరియు సిహెచ్సిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ పుట్టినరోజు వేడుకల్లో స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి ఎఫ్‌ఏసిగా డాక్టర్ జి.జగదీష్ బాధ్యతల స్వీకరణ

**-పేదరోగులకు మరింత మెరుగైన వైద్యసేవలందించడమే లక్ష్యం**

తిరుపతి రూరల్ కదిలించే వార్త 27 ఆగస్టు

తిరుపతిలోశ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ .స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి(ఎఫ్‌ఏసి)గా డాక్టర్ జి.జగదీష్ గురువారం ఉదయం పాత డైరెక్టర్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ డైరెక్టర్ డా॥ అలోక్ సచన్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. ముందుగా స్విమ్స్ లోని ఎన్టీఆర్ సర్కిల్లో శ్రీ నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. శ్రీ వేంకటేశ్వర స్వామి, శ్రీ పద్మావతి అమ్మవారి విగ్రహాల వద్ద పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. డా జగదీష్ బాధ్యతల స్వీకరణ అనంతరం తిరుమలలోని ఛైర్మన్ కార్యాలయంలో టిటిడి ఛైర్మన్ మరియు స్విమ్స్ యూనివర్సిటీ ఛాన్సలర్ బిఆర్.నాయుడు మర్యాద పూర్వకంగా కలిసి తన జాయినింగ్ రిపోర్ట్ అందజేశారు. స్విమ్స్ డాక్టర్ల బృందంతో సమన్వయం చేసుకుని పేద రోగులకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తానని తెలిపారు.మరో ఆరు నెలల్లో శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అందుబాటులోకి రానుందని, ఈ భవనం పై అంతస్థులో ఎయిర్ అంబులెన్సు సౌకర్యం వుంటుందని చెప్పారు. స్విమ్స్‌లో అత్యవసరసేవల విభాగాన్ని మరింత విస్తరింపజేస్తామని, బ్లడ్ సెంటర్ సేవలను మరింత విస్తృతం చేస్తామని వెల్లడించారు. తనకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు. టి.టి.డి. ఛైర్మన్ శ్రీ బి.ఆర్.నాయుడు, ఇ.ఓ. ముద్దాడ రవిచంద్ర



కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ హాస్పిటల్, బర్డ్ హాస్పిటల్ వైద్యులు, ఫ్యాకల్టీ, సిబ్బంది పాల్గొన్నారు.

# వయోవృద్ధులకు సేవ చేయడం గొప్ప విషయం

కడప/వనపర్తి: ఆగస్టు 27 కదిలించే వార్త సోసియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని చౌడేశ్వరి మాత వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఆశ్రమంలోని 50 మంది వయోవృద్ధులకు అల్పాహారం, పండ్లు, బ్రెడ్లు, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.మహబూబ్‌నగర్ రీజియన్ ఛైర్మన్ ఎం.డి. సాదిక్ అలీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి వనపర్తి టౌన్ సెకండ్ ఎస్.ఐ. రాములు కోడూరు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వయోవృద్ధులకు సేవ చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, వారిని గౌరవం, ఆదరణతో చూసుకోవాలని ఎస్.ఐ. సూచించారు.ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ టౌన్ ఛైర్మన్ ఎం. లక్ష్మీకాంత్, వనపర్తి టౌన్ ఛైర్మన్ తేజేశ్వర చారి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎస్.ఐ. రాములు కోడూరును ఎం.డి. సాదిక్ అలీ శాలువాతో సన్మానించారు. భవిష్యత్తులోనూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.



# అవినాష్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు

కడప, ఆగస్టు 27: కదిలించే వార్త

కడప పార్లమెంట్ సభ్యులు వై.ఎస్. అవినాష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పబ్లిసిటీ విభాగం జోన్--5 వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ.. వై.ఎస్. అవినాష్ రెడ్డి అత్యధిక మెజార్టీతో మూడు సార్లు కడప పార్లమెంట్ సభ్యుడిగా విజయం సాధించారని తెలిపారు. కడప పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుంచి వేల కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు.అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలను కుల, మత, ప్రాంత, పార్టీ భేదాలకు అతీతంగా ప్రజలంతా ఒక పండుగలా జరుపుకుంటున్నారని అన్నారు. ఆయన మరింత కాలం రాజకీయంగా రాణిస్తూ, సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. వేలంగిని మాత ఆశీస్సులు అవినాష్ రెడ్డికి, కడప పార్లమెంట్ ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కాల్వపల్లి సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ఆర్. లారెన్స్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ షఫీబుల్లా, పబ్లిసిటీ విభాగం నగర అధ్యక్షులు సాయి మహేష్ రెడ్డి, పార్టీ నాయకులు పెంచలయ్య, సురేష్, శీను తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులకు మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆశీస్సులు...

**-ఆత్మీయతే బంధం.. ఆశీస్సులే బలం.. నూతన దంపతులకు మంత్రి సత్యకుమార్ శుభాకాంక్షలు...**

**-చిలకం కుటుంబ వివాహ వేడుకల్లో ఆత్మీయంగా పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్...**



ధర్మవరం, కదిలించే వార్త, ఆగస్టు 27:-- ధర్మవరం పట్టణం రిపోర్టర్స్ కాలనీకి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు కేశగాల్ల శ్రీనివాసులు గారి కుమార్తె ప్రియాంక--గోపాలకృష్ణ నూతన దంపతులను రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ గురువారం వారి స్వగృహంలో కలిసి ఆశీర్వదించారు. ఇటీవల వివాహ బంధంతో ఒక్కటైన నూతన వధూవరులను మంత్రి సత్యకుమార్ యాదవ్, ఆప్యాయంగా పలకరించి, వారి వైవాహిక జీవితానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దాంపత్య జీవితం పరస్పర ప్రేమానురాగాలు, నమ్మకం, సంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. నూతన దంపతులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, ఆనందంగా జీవిస్తూ ఉన్నతమైన జీవితాన్ని కొనసాగించాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మంత్రి సత్యకుమార్ యాదవ్, ఆత్మీయంగా మాట్లాడి, నూతన దంపతుల వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ సభ్యులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

**చిలకం జయవర్ధన్ రెడ్డి హల్దీ వేడుకల్లో మంత్రి సత్యకుమార్ యాదవ్....**

ధర్మవరం నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సోదరులు చిలకం మధుసూదన రెడ్డి తనయుడు చిలకం జయవర్ధన్ రెడ్డి వివాహ వేడుకల్లో భాగంగా గురువారం నిర్వహించిన హల్దీ ఫంక్షన్ కార్యక్రమానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చిలకం జయవర్ధన్ రెడ్డి ని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆప్యాయంగా పలకరించి,



ఆశీర్వదించారు. నూతన జీవితంలోకి అడుగుపెడుతున్న జయవర్ధన్ రెడ్డి జీవితం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఆనందంతో నిండాలని ఆకాంక్షించారు. వివాహ బంధం రెండు కుటుంబాలను మాత్రమే కాకుండా, ప్రేమ, ఆత్మీయత, అనుబంధాలను మరింత బలోపేతం చేస్తుందని పేర్కొంటూ, జయవర్ధన్ రెడ్డి నూతన జీవిత ప్రయాణం విజయవంతంగా సాగాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలిపారు. ధర్మవరం నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా ఆత్మీయ సంబంధాలకు, కుటుంబ అనుబంధాలకు విలువనిస్తూ ప్రతి ఒక్కరి సంతోషంలో భాగస్వామిగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.



# నేతన్న సేవలో పథకంపై మంత్రి సత్యకుమార్ యాదవ్ సమీక్ష...

**అర్హుడికి సాయం అందకపోతే బాధ్యులెవరు? అధికారులను ప్రశ్నించిన మంత్రి సత్యకుమార్ యాదవ్**

**లబ్ధిదారుల వివరాలపై ఆరా.. అర్హులందరికీ పథకం అందేలా మంత్రి దిశానిర్దేశం**

**నేతన్న సేవలో నిర్లక్ష్యానికి చోటు లేదు.. అధికారులకు మంత్రి సత్యకుమార్ స్పష్టమైన ఆదేశం**

**- మొదటి విడతలో 71,536 మంది నేతన్నలకు రూ.25 వేల ఆర్థిక సాయం**

**- కొత్తగా వచ్చిన 36,617 దరఖాస్తులపై ఇంటింటి సర్వే.. ఈ నెలాఖరుకు అర్హుల గుర్తింపు**

**- మిగిలిన అర్హులకు త్వరలో రెండో విడతలో రూ.25 వేల సాయం**

**- నేతన్న సంక్షేమంలో రాజీ లేదు.. అర్హుడైన ప్రతి ఒక్కరికీ రూ.25 వేల సాయం అందిస్తాం...**

**- నేతన్నల సంక్షేమంపై ప్రభుత్వం కట్టుబడి ఉంది..**

**- అర్హుడైన ఒక్క నేతన్నకు కూడా అన్యాయం జరగకూడదు...**

**- అర్హత ఉన్న ప్రతి నేతన్నకూ పథకం వర్తింప చేస్తాం.. ఎవరూ ఆందోళన చెందొద్దు...**

**--- ----------- మంత్రి సత్యకుమార్ యాదవ్....**



ధర్మవరం, కదిలించే వార్త, ఆగస్టు 27:-- నేతన్నల సంక్షేమం, ఆర్థిక భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. అర్హత కలిగిన ప్రతి నేతన్నకు నేతన్న సేవలో పథకం ద్వారా ప్రభుత్వ ఆర్థిక ప్రయోజనం అందేలా అధికారులు సమగ్రంగా పనిచేయాలని ఆదేశించారు. ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో గురువారం ఆర్డీవో రాంభూపాల్ రెడ్డి, హ్యాండ్లూమ్ ఏడి అప్పాజీ, చేనేత శాఖ అధికారులతో మంత్రి సత్యకుమార్ యాదవ్ నేతన్న సేవలో పథకం అమలు తీరుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పథకం ద్వారా ఇప్పటివరకు ఎంతమంది నేతన్నలకు ప్రయోజనం అందింది, అర్హత ఉన్నప్పటికీ ఇంకా ఎంతమందికి ప్రయోజనం అందలేదు, అందకపోవడానికి గల కారణాలు ఏమిటనే అంశాలపై అధికారులను మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా, ఈ అంశంపై ఇప్పటికే సంబంధిత రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత, ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్, కలెక్టర్ తదితర ఉన్నతాధికారులతో తాను చర్చించిన విషయాన్ని మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులకు తెలియజేశారు. రాష్ట్ర స్థాయిలోనూ నేతన్నల సంక్షేమం, అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకం ప్రయోజనం అందించడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నేతన్నల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్న నేతన్న సేవలో పథకం ద్వారా మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 71,536 మంది నేతన్నలకు ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయం అందించినట్లు మంత్రి తెలిపారు. పథకానికి సంబంధించి కొత్తగా 36,617 దరఖాస్తులు అందాయని, వీటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి నిజమైన అర్హులను గుర్తించే ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోందని వెల్లడించారు. అర్హులైన నేతన్నలను గుర్తించేందుకు అధికారులు ఇంటింటికీ వెళ్లి పరిశీలన నిర్వహిస్తున్నారని, ఈ లబ్ధిదారుల గుర్తింపు కార్యక్రమాన్ని ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అర్హుల గుర్తింపు ప్రక్రియ పూర్తయిన వెంటనే రెండో విడతలో మిగిలిపోయిన అర్హులైన నేతన్నలకు ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తామని మంత్రి స్పష్టం చేశారు. పథకం ప్రయోజనం పొందేందుకు అర్హత ఉన్న ఏ ఒక్క నేతన్న కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి భరోసా ఇచ్చారు. అర్హత ఉన్న ప్రతి ఒక్క నేతన్నకూ నేతన్న సేవలో పథకం వర్తింపజేస్తామని, అర్హుల గుర్తింపు ప్రక్రియలో ఎవరి పేరు మిగిలిపోయినా, అర్హత ఉన్నప్పటికీ ప్రయోజనం అందకపోయినా దానిపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరడమే ప్రభుత్వ లక్ష్యం. అర్హత ఉన్న ఒక్క నేతన్నకు కూడా అన్యాయం జరగకూడదు. ఎక్కడైనా అర్హుడికి అన్యాయం జరిగినట్లు తేలితే సహించేది లేదు అని మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులకు స్పష్టం చేశారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి వివక్షకు, రాజకీయ జోక్యానికి, అనర్హులకు ప్రయోజనం కల్పించే విధానాలకు తావులేకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మంత్రి సూచించారు. అర్హతలను నిబంధనల ప్రకారం పారదర్శకంగా పరిశీలించి, నిజమైన లబ్ధిదారులను గుర్తించి వారికి ప్రభుత్వ ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం మరింత భరోసాను కల్పిస్తుందని మంత్రి పేర్కొన్నారు. నేతన్నల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు. నేతన్నల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన వారు ఎవరైనా పథకం ప్రయోజనం అందకపోతే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని మంత్రి సూచించారు. అర్హులైన ప్రతి నేతన్నకు న్యాయం జరిగే వరకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

# ప్రధాన రహదారిపై మురికి నీటి ప్రవాహం



వేముల కదిలించే వార్త ఆగస్టు 27

వేముల మండలం బెస్తవారి పల్లెలోని కడప--పులివెందుల ప్రధాన రహదారిపై మురికి నీరు పారుతుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బెస్తవారిపల్లి గ్రామంలో డ్రైనేజీ నీరు పొంగి పొర్లడం కారణంగా మురుగు నీరు రోడ్డుపైకి చేరి ప్రవహిస్తోంది. దీంతో ప్రధాన రహదారిపై ప్రయాణించే వాహనదారులు, ద్విచక్ర వాహనదారులు అవస్థలు పడుతున్నారు.మురికి నీరు రోడ్డుపై నిలిచి ఉండటంతో దుర్వాసన వెదజల్లడంతో పాటు పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.ప్రధాన రహదారిపై డ్రైనేజీ లీకేజీని వెంటనే అరికట్టి, మురుగు నీరు రోడ్డుపైకి రాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు పంచాయతీ అధికారులను కోరుతున్నారు.

కదిలించే వార్త తెలుగు దినపత్రిక



# శ్రీశైలం విషాద బాధిత కుటుంబానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ పరామర్శ

## -బత్తలపల్లి టీచర్స్ కాలనీలో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

## -తక్షణ సాయంగా రూ.50 వేల ఆర్థిక సహాయం.. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా

## -రానున్న నెలలో కొత్త పింఛన్ మంజూరుకు చర్యలు తీసుకుంటాం: మంత్రి సత్యకుమార్ యాదవ్



బత్తలపల్లి, కదిలించే వార్త, ఆగస్టు 27:-- శ్రీశైలంలో చోటుచేసుకున్న విషాదకర ఘటనలో ధర్మవరం నియోజకవర్గం, బత్తలపల్లి చెందిన కుటుంబ సభ్యులు మృతి చెందడం పట్ల రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గురువారం బత్తలపల్లి మండల కేంద్రంలోని టీచర్స్ కాలనీలో ఉన్న బాధిత కుటుంబ స్వగృహానికి మంత్రి సత్యకుమార్ యాదవ్, ఆర్డిఓ రాంభూపాల్ రెడ్డి, ఎమ్మార్వో ఈశ్వర ప్రసాద్, ఎంపీడీవో కిష్టప్ప, తదితర అధికారులతో కలిసి వెళ్లారు. కుటుంబ సభ్యుడు గోకల రాముడును పరామర్శించి, ప్రస్తుత కుటుంబ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. శ్రీశైలంలో జరిగిన ఘటనలో కుటుంబ సభ్యులను కోల్పోయిన నేపథ్యంలో గోకల రాముడు కుటుంబం ఎదుర్కొంటున్న పరిస్థితులను మంత్రి సత్యకుమార్ యాదవ్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి ప్రస్తుతం ఉన్న అవసరాలు, ఆర్థిక పరిస్థితి తదితర అంశాలపై అధికారులతో చర్చించారు.

### తక్షణ సాయంగా రూ.50 వేల ఆర్థిక సహాయం....

బాధిత కుటుంబానికి తక్షణ ఉపశమనంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ తనవంతుగా రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కష్ట సమయంలో కుటుంబం ఒంటరిగా లేదని, ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు అన్ని విధాలా అండగా ఉంటారని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. అదేవిధంగా కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తరపున అందించగల ఇతర సహాయ సహకారాలపై మంత్రి అక్కడికక్కడే ఆర్డిఓ, ఎమ్మార్వో, ఎంపీడీవో, తదితర అధికారులతో చర్చించారు. అవసరమైన చర్యలను వేగంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రానున్న నెలలో కొత్త పింఛన్ల మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ప్రక్రియలో గోకల రాముడికి పింఛన్ మంజూరయ్యేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి సత్యకుమార్ యాదవ్ హామీ ఇచ్చారు. అర్హతకు అనుగుణంగా పింఛన్ కోసం దరఖాస్తు చేసుకునేలా సంబంధిత అధికారులు సహకరించాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పింఛన్ మంజూరుకు అవసరమైన ప్రక్రియను పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు అండగా ఉంటారు. కుటుంబ సభ్యులు అధైర్యపడాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం నుంచి అందించగల ప్రతి సహాయాన్ని అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం అని మంత్రి బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు.

### సమస్యలను పంచుకుంటే పరిష్కారం దొరుకుతుంది....

జీవితంలో ఎలాంటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా వాటిని ఒంటరిగా ఎదుర్కోవద్దని సూచించారు. కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, స్నేహితులతో సమస్యలను పంచుకుని, వారి సహకారంతో పరిష్కార మార్గాలను అన్వేషించాలని కోరారు. జీవితంలో ఎలాంటి సమస్య ఎదురైనా దానికి పరిష్కారం ఉంటుంది. కష్టకాలంలో ఆత్మీయులతో, కుటుంబ సభ్యులతో, స్నేహితులతో మాట్లాడాలి. సమస్యను పంచుకుంటే పరిష్కారానికి మార్గం దొరుకుతుంది. ఆవేశానికి లోనై ఆత్మహత్య వంటి తీవ్రమైన నిర్ణయాలకు ఎవరూ పాల్పడవద్దు అని మంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరి జీవితం ఎంతో విలువైనదని, ఎంతటి క్లిష్ట పరిస్థితి ఎదురైనా ధైర్యంగా నిలబడి పరిష్కారం కోసం ప్రయత్నించాలని మంత్రి సూచించారు. కష్టాల్లో ఉన్నవారికి కుటుంబ సభ్యులు, ఆత్మీయులు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బత్తలపల్లి బిజెపి మండల అధ్యక్షులు ఆకులేటి భాస్కర్, ఆకులేటి వీరనారప్ప, కోటి బాబు, తిరుపతయ్య, మల్లికార్జున, తదితర స్థానిక నాయకులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



# కాపు సంఘం జిల్లా అధ్యక్షులు రాపా ధనుంజయకు కాపు జేపీసీ నాయకుల పరామర్శ



అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 27 :అనంతపురం తపోవనం ప్రాంతంలోని కాపు సంఘం జిల్లా అధ్యక్షులు రాపా ధనుంజయ నివాసానికి బుధవారం సాయంత్రం 4 గంటలకు కాపు జేపీసీ నాయకులు చందు జనార్ధన్ విచ్చేసి పరామర్శించారు.ఈ సందర్భంగా కాపు పెద్దలు, నాయకులు కలిసి రాపా ధనుంజయ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.సింగనమల మండలం నుంచి ఓబులేసు, చంద్రమోహన్, ఎల్. సత్యనారాయణ, గార్లదిన్నె మండలం నుంచి శివకేశవరాయులు, గణేష్, బుక్కరాయసముద్రం మండలం నుంచి డాక్టర్ రామాంజనేయులు, విశ్వనాథ్ రాయల్, నార్పల

# ఎమ్మెల్సీ దళవాయి రమాదేవిని సత్కరించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 27 :

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తొలిసారి అనంతపురం అర్బన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి విచ్చేసిన ఎమ్మెల్సీ దళవాయి రమాదేవిని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్సీగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా హృదయపూర్వక అభినందనలు తెలిపారు. బీసీ వర్గాలకు, ముఖ్యంగా వడ్డెర సామాజిక వర్గానికి చెందిన సాధారణ కుటుంబం నుంచి వచ్చిన దళవాయి రమాదేవి గారికి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి దక్కడం తెలుగుదేశం పార్టీ బీసీలకు, మహిళలకు ఇస్తున్న రాజకీయ ప్రాధాన్యతకు నిదర్శనమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. సామాన్య కుటుంబాల నుంచి వచ్చిన ప్రతిభావంతులకు రాజకీయాల్లో అవకాశాలు కల్పిస్తూ, బీసీలు మరియు మహిళలను నాయకత్వ స్థానాల్లోకి తీసుకురావడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ చూపుతున్న చొరవ అభినందనీయమన్నారు. అనంతపురం నియోజకవర్గంలో క్లస్టర్ ఇంచార్జిగా ఉన్న రమాదేవికి ఎమ్మెల్సీ అవకాశంలో కల్పించడం శుభపరిణామం అన్నారు. తనకు లభించిన ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బీసీలు, మహిళలు, పేదలు, అణగారిన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తూ ప్రజలకు మరింత సేవ చేయాలని ఎమ్మెల్సీ దళవాయి రమాదేవికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్షించారు.

# ఫాస్ట్ ట్రాక్ కోర్టును సాధించి తీరుతాం.....

## -ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సువర్ణ రాజు ....

## డిమాండ్స్:-

## -ఫాస్టర్ కోర్టును ఏర్పాటు చేయాలి.

## -బాధిత కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలి.

## - కోర్టులో పెండింగ్ లో ఉన్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరగా న్యాయ విచారణ చేపించాలి అన్నారు.






అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 27 :

ఫాస్ట్ ట్రాక్ కోర్టును సాధించి తీరుతామని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణరాజు, అనంతపురం జిల్లా సప్తగిరి సర్కిల్ నందు ధర్మ పోరాట దీక్షను ఏర్పాటు చేయగా, కళా చైతన్య దండోరా రాష్ట్ర అధ్యక్షులు విజయ్ కుమార్ అధ్యక్షతన, మాజీ జస్టిస్ చంద్రకుమార్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కుంటిమీద్దీ ఓబులేష్ దీక్షను సువర్ణ రాజుకు పూలదండ వేసి ప్రారంభం చేయడం జరిగింది. అలాగే ఎమ్మార్పీఎస్ రాష్ట్ర జిల్లా నాయకత్వానికి కూడా పూలదండలు వేసి దీక్ష కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు 28 మంది దళిత బిడ్డలను హత్య చేయబడితే ఏ ఒక్క కుటుంబాన్ని పరామర్శించడానికి రాష్ట్ర హోం మంత్రి వెళ్లకపోవడం చాలా సిగ్గుచేటని దీన్ని ఏపీ ఎమ్మార్పీఎస్ తీవ్రంగా ఖండిస్తుందని తెలియజేశారు.రాష్ట్రంలో జరుగుతున్న హత్యలు ఆగాలన్న బాధ్యత కుటుంబాలకు న్యాయం జరగాలన్న ఫాస్ట్ ట్రాక్కోర్టు ద్వారానే సాధ్యమని సంకల్పించి రాష్ట్రంలో అన్ని జిల్లాల్లోనూ ధర్మ పోరాట దీక్షలను ఏర్పాటు చేస్తున్నామని అందులో భాగంగానే ఈరోజు అనంతపురం జిల్లాలో ధర్మ పోరాట దీక్షను ఏర్పాటు చేశామని వారు తెలిపారు. ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ద్వారానే నిందితులకు శిక్ష పడుతుంది అని బాధితులకు న్యాయం జరుగుతుందని వారు తెలియజేశారు. దీక్షను ప్రారంభించిన జస్టిస్ చంద్రకుమార్ దళితులు విద్య ఉద్యోగ ఆర్థిక రాజకీయ సామాజిక రంగాలలో అభివృద్ధి చెందాలంటే చదువు ఒకటే మార్గమని విద్య ద్వారానే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని, ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ఉన్న స్థాయి చదువులు చదివించి ఐఏఎస్లు ఐపీఎస్లుగాను చేయాలని వారు తెలియజేశారు. ధర్మ పోరాట దీక్షకు దళిత గిరిజన ప్రజా సంఘాలు మద్దతు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుత్తి అంజన్ ప్రసాద్, రాష్ట్ర అధికార ప్రతినిధి గుబనపల్లి నాగరాజు, ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జెన్నే చిరంజీవి, మహిళా అధ్యక్షురాలు విజయ జ్యోతి, జిల్లా అధ్యక్షుడు బండారు కుల్లాయప్ప,రాష్ట్ర ఉపాధ్యక్షులు సాకే ఓబులేసు, మంత్రి సుదర్శన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ జిల్లాల అధ్యక్షులు మీనుగా రామాంజనేయులు, జిల్లా యువసేన అధ్యక్షులు లబ్బేరాఘవ,రాష్ట్రజిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జి మల్లికార్జున నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మీనుగ ఓబులేసు, జిల్లా గౌరవ అధ్యక్షులు సాకేచంద్ర, సత్యసాయి జిల్లా అధ్యక్షులు కళ్యాణ్ దుర్గం తాలూకా అధ్యక్షులు డాబా రమేష్ తాలూకా గౌరవ అధ్యక్షులు రవీంద్ర యువసేన జిల్లా ప్రధాన కార్యదర్శి వన్నూరు స్వామి, కళ్యాణదుర్గం మండల అధ్యక్షుడు సాకే హరి,

# ఆ కాంట్రాక్టర్లపై మీకెందుకు అంత ప్రేమ..?

## -జడ్పీ సర్వసభ్య సమావేశంలో అధికారులను నిలదీసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

## - 4పంచాయతీల్లో తాగునీటి పనులను వెంటనే పూర్తి చేయాలన్న దగ్గుపాటి

## - వైసీపీ సభ్యుల ప్రశ్నలకు ధీటుగా సమాధానం ఇచ్చిన ఎమ్మెల్యే దగ్గుపాటి

## - కూటమి ప్రభుత్వం అన్ని సమస్యలపై చిత్తశుద్ధిగా ఉందన్న ఎమ్మెల్యే దగ్గుపాటి





అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 27 : రెండేళ్లుగా పనులు చేయకున్నా... ఎందుకు కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోలేదని..ఆ కాంట్రాక్టర్లపై మీకు ఎందుకు అంత ప్రేమ అని అధికారులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నిలదీశారు. అనంతపురం జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎంపీ పార్థసారథి గారు, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి గారు, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. నాలుగు పంచాయతీలలో ఉన్న తాగు నీటి సమస్యలను ఆయన సభ దృష్టికి తీసుకెళ్లారు. గత రెండేళ్లుగా పనులు చేయకున్నా..ఎందుకు కాంట్రాక్టర్లను తొలగించలేదని ఈ విషయంపై ఎన్నోసార్లు ఫిర్యాదు చేసిన ఎందుకు పట్టించుకోవడంలేదని నిలదీశారు. ఇప్పటికే నోటీసులు ఇచ్చామని అధికారులు వివరించినా.. రెండేళ్లుగా ఇలాగే ఉంటే వచ్చే వేసవిలో తాగునీటి సమస్యను ఎలా ఎదుర్కోవాలని ప్రశ్నించారు. వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఆ కాంట్రాక్టర్లను తొలగించి కొత్తవారికి పనులు అప్పజెప్పి పూర్తయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు సభలో వైసీపీ నాయకులు గందరగోళం సృష్టించడానికి ప్రయత్నించగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ధీటుగా స్పందించారు. ఇందులో ముఖ్యంగా హెచ్.ఎల్.సి, హంద్రీనీవా కాలువల నుంచి వచ్చే నీటిని... సాగుకు ఇవ్వాలని వైసిపి నాయకులు డిమాండ్ చేయగా.. ఈసారి సూపర్ ఎల్-నినో ప్రభావం ఉండటం వలన కేవలం తాగునీటికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. గత ఐదేళ్లలో ఏ రోజైనా హంద్రీనీవా, హెచ్.ఎల్.సి కాలువల గురించి పట్టించుకున్నారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హంద్రీనీవాకు ప్రత్యేక విధులు కేటాయించారని పేర్కొన్నారు. అలాగే జడ్పీటిసి, ఎంపీటీసీలు



అలవెన్స్ లు ఇవ్వలేదని ప్రభుత్వాన్ని తప్పుపట్టే ప్రయత్నం చేశారు. దీనిపై ఎమ్మెల్యే దగ్గుపాటి ఘాటుగా స్పందించారు. గత సమావేశాల్లో మీరు ఈ విషయాన్ని చెప్పి ఉంటే.. కచ్చితంగా ఇప్పటికే వాటిని చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకునేదని అన్నారు. అప్పుడు చెప్పకుండా ఇప్పటికిప్పుడు ఏదో జరిగిపోయింది అన్నట్టుగా చెప్పడం ఏంటని నిలదీశారు. అలాగే గత ప్రభుత్వంలో వీటి గురించి ఏరోజైనా నిలదీశారా అని సభ్యులను ప్రశ్నించారు. వసతి గృహాలు పాఠశాలల్లో సమస్యలు ఉన్నాయంటూ వైసీపీ నాయకులు చెప్పగా మంత్రి నారా లోకేష్ వచ్చిన తర్వాతే విద్యా శాఖలో అనేక మార్పులు వచ్చాయని... ప్రైవేట్ విద్యాసంస్థల నుంచి ప్రభుత్వ విద్యా సంస్థల్లో పిల్లలు చేరుతున్నారన్నారు. ఎక్కడ ఏ సమస్య ఉన్నా మంత్రి నారా లోకేష్ వెంటనే స్పందిస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సమాధానం ఇచ్చారు.




Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710